# తెలుగు జ్యోతి

## తెలుగు కళా సమితి ప్రచురణ

వేసవి సంచిక : జులై - ఆగస్టు 2020






**Usha Darisipudi**
**(Secretary)**


**Jyothi Gandi**
**(Treasurer)**


**Bindu Yalamanchili**
**(Vice President)**


**Sreedevi Jagarlamudi**
**(President)**


**Anu Para**
**(Cultural)**


**Anuradha Dasari**
**(IT Services)**


**Yashoda Dasika**
**(Youth Services)**


**Srinivas Cheruvu**
**(Membership Services)**


**Ravi Annadanam**
**(Community Services)**


## TFAS New Board of Trustees for 2020 - 2022
## తెలుగు కళా సమితి నూతన కార్యవర్గం


**Telugu Jyothi**
**July - August 2020**

**A Literary Magazine from**
**Telugu Fine Arts Society**

# తెలుగు కళా సమితి

# Telugu Fine Arts Society

A 501 (c) Non Profit Org, Tax ID : 22-2534166, www.tfasnj.org

**New Jersey**

## VIRTUAL
# Summer Fun Event

ఎండాకాలంలో ఆహ్లాదపు చిరుజల్లు...

**August 30th, Sunday 2:30 pm EST**

Please join us for

*Exciting fun activities, Quizzes, Games and many more...*

### Activities for Adults:

**MAA MAATA- MEE PAATA**
మా మాట - మీ పాట

**CINE VINODAM**
సినీ వినోదం

**LITERARY CONTEST**
సాహితీ సంరంభం

### Activities for Kids/Youth:




*And many more.......*




పగలే వెన్నెలగా ఆడుకుందాం
జగమే ఊయలగా పాడుకుందాం
వేసవి వెన్నెలతో స్వాంతన పొందుదాం

**Please register for the event at our website www.tfasnj.org**

For additional information:

| | | | | | |
|---|---|---|---|---|---|
| Sreedevi Jagarlamudi | 732-470-7055 | Bindu Yalamanchili | 908-240-3167 | Usha Darisipudi | 732-718-4184 |
| Jyothi Gandi | 732-208-9599 | Anuradha Para | 201-312-5335 | Anuradha Dasari | 908-907-1502 |
| Srinivas Cheruvu | 732-447-6686 | Yasoda Dasika | 908-304-3710 | Ravi Annadanam | 917-355-5503 |

తెలుగు కళా సమితి

# Telugu Fine Arts Society, Inc.

A tax exempt and not for profit corporation: Tax Id# 22-2534166
13 Julie Court, Somerset, NJ 08873: **http://www.tfas.net**

**Board of Trustees 2020-2022**

**President**
**Sreedevi Jagarlamudi**
13 Julie Court,
Somerset, NJ 08873
(732) 470-7055
*president@tfas.net*

**Vice President**
**Bindu Yalamanchili**
6 Bogart Dr,
Bridgewater, NJ 08807
(908) 240-3167
*vicepresident@tfas.net*

**Secretary**
**Usha Darisipudi**
24 Christian Drive
East Brunswick, NJ 08816
(732)718-4184
*secretary@tfas.net*

**Treasurer**
**Jyothi Gandi**
16 Parker Road
Edison, NJ 08820
(732) 208-9599
*treasurer@tfas.net*

**Membership Services**
**Srinivas Cheruvu**
(732) 447-6686
*membership@tfas.net*

**Cultural**
**Anuradha Para**
(201)312-5335
*events@tfas.net*

**IT Services**
**Anuradha Dasari**
(908) 907-1502
*it@tfas.net*

**Youth Services**
**Yasoda Dasika**
(908) 304-3710
*youth@tfas.net*

**Community Services**
**Ravi Annadanam**
(917) 355-5503
*community@tfas.net*

**Advisors**
**Anand Paluri**
**Sudhaker Rayapudi**
**Ram Kolluri**
**Dr. Janani Krishna**
**Hari Eppanapally**

**Telugu Jyothi**
**Vignan Kumar Utukuri**
Editor

Date: జూన్ 7, 2020

## అధ్యక్షురాలి తొలి పలుకు



మా బృందాన్ని ఆశీర్వదించి తెలుగు కళా సమితి బాధ్యతల్లో భాగం కల్పించిన తెలుగు కళా సమితి సభ్యులకు మా అందరితరపున నమస్సుమాంజలి. ప్రస్తుత పరిస్థితి (COVID19/Pandemic) గురించి మన అందరికీ తెలిసినదే. ఈ విపత్కర పరిస్థితి ఎవరూ ఊహించనిది. ఈ విపత్కర పరిస్థితులు చరిత్రలో చదువుకుంటాము కానీ ఈసారి మన జీవిత కాలంలో ప్రత్యక్షంగా అనుభవిస్తున్నాం. మనం కూడా చరిత్రలో భాగం అవుతున్నాము.

గత నాలుగు నెలలుగా మనమందరం కొత్త జీవన విధానానికి అలవాటు పడ్డాము. ప్రస్తుత పరిస్థితుల పర్యవసానంగా, ఉన్న పరిమితులను దృష్టిలో ఉంచుకొని అందరి క్షేమాన్ని ఆశిస్తూ మాకు సాధ్యమైనంత పరిధిలో మంచి కార్యక్రమాలను మీ ముందుకు తీసుకు రావడానికి శాయశక్తులా కృషి చేస్తాము.

ఏ సంస్థ అయినా విజయవంతంగా ముందుకు వెళ్లాలంటే ఆ సంస్థకు సభ్యులే బలం దానిని దృష్టిలో ఉంచుకొని సభ్యుల సంఖ్య పెంచడం మా ప్రధాన లక్ష్యంగా భావిస్తున్నాము. కొత్త సభ్యులను చేర్పించడంతో పాటు అంతకు ముందు యాన్యువల్, ఫైవ్ ఇయర్స్ మెంబర్షిప్ కాల పరిమితి అయిపోయిన సభ్యులను లైఫ్ మెంబర్స్ గా మార్చే దిశగా ముందుకు వెళతాము.

అలాగే మన యువతని మన సంస్కృతి సాంప్రదాయాలకు నిజమైన వారసులుగా చేసేందుకు, వారిని మరిన్ని కార్యక్రమాలలో పాల్గొనేటట్లు చేయడం, వారే సొంతగా నిర్వహించే అవకాశాన్ని ఇచ్చి ప్రోత్సహిస్తాం.

మీకు నచ్చిన మీరు మెచ్చిన సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు సీనియర్ సిటిజన్స్ కి సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలను అందరి సూచనలు సహాయ సహకారాలతో నిర్వహిస్తామని, మీ అందరి అభిమానం, ఆశీస్సులతో మన ఈ తెలుగు కళా సమితిని మరింత ఉన్నత శిఖరాలకు తీసుకువెళ్లాలనే దృఢ సంకల్పంతో మీ ముందుకు వస్తున్నాం.

మీ సేవలో,

జాగర్లమూడి శ్రీదేవి

అధ్యక్షురాలు (2020-2022)

తెలుగు కళా సమితి

# సంపాదకీయం

'యథా రాజా తథా ప్రజా' అన్నది ఒక ప్రసిద్ధమైన నానుడి. ఐతే రాజులేనా, రాణీలు కాదా అని ప్రశ్న వేస్తే, అది అర్ధం లేని ప్రశ్నా, మానవుడు అంటే మానవ జాతికి చెందిన ప్రతి మనిషీ అని అర్ధమూ, పురుషుడే కాదు. అలాగే రాజా అంటే దేశ నాయకత్వం వహించిన వ్యక్తి అని అర్ధం, రాజులూ రాణీలు కూడానూ అని భాష్యం చెప్పచ్చు. అది ఎడంచేతి భాష్యం, ఆ నానుడి పుట్టిన ప్రాచీన కాలంలో రాణీలెవఋూ రాజ్యం చేయలేదు అని ప్రతివాదం చేయచ్చు. నిజానికి 13వ శతాబ్దంలో రాణీ రుద్రమదేవి ముందు రాజ్యం చేసిన మహిళలెవఋూ కనిపించరు. ఆమె తరువాత కూడా 18వ శతాబ్దంలో రాణీ అహల్యా బాయి, 19వ శతాబ్దంలో రాణీ ఝూన్సీ, అంతకు మించి ఎవరూ లేరనే చెప్పచ్చు. ఏది ఏమైనా ప్రస్తుత COVID 19 మహా మారి పరిస్థితులలో 'యథా రాణీ తథా ప్రజా' అని ఘంటాపథంగా చెప్పచ్చుననిపిస్తున్నది. Angela Merkel అధిపత్యంలో Germany, Jacinda Arden నేతృత్వంలో New Zealand చాలా చక్కగా ఉన్నాయి. వారిద్దరూ తమ బాధ్యతలని చాలా చక్కగా నిర్వహించి, తమ తమ దేశాలలో వ్యాధి సంక్రమణం కానీ మరణాలు కాని చాలా తక్కువగా ఉండేటట్లు కాపాడ గలిగారు. మహిళా నాయకత్వంలో ఉన్న మఱికొన్ని దేశాలలో కూడా చాలా తక్కువ మరణాలు జఱిగాయట.

ప్రస్తుతం మన కళా సమితి కార్యవర్గంలో కూడా తొమ్మిది మందిలో ఏడుగురు మహిళలు. ఈ మహిళా ప్రభుత్వం కూడా చాలా సమర్ధవంతంగా సమితిని నడిపిస్తారని ఆశిద్దాం. అధ్యక్షురాలు శ్రీమతి శ్రీదేవి గారికీ వారి కార్యవర్గానికి స్వాగతం.

ఇక ఈ సంచికలో

మాతృ హృదయం, సుధాకర్ గారు: అమ్మకి జోహారు మఱో మారు

గాలివాన, దేవులపల్లి దుర్గా ప్రసాద్: గంగారాం ని దానకర్ణుడనాలేమో

తేడా, యలమర్తి అనూరాధ గారు: స్త్రీల మండే గుండెలు ఆరేదెప్పుడు అన్న ఆరాటం!

Ever green సామెతలు కొన్ని పంపారు, దరిసి పూడి ఉష గారు

నాకు నచ్చిన పద్యం, కాశీనాథుని రాధ గారు: కుమార సంభవంలో మన్మథ దహనం వర్ణించిన పద్యానికి చక్కని వ్యాఖ్యానం

బండారు రాజారావు గారి సామెతల సమస్యలకి సమాధానం పంపారు, పోలేపల్లి సుహాసిని గారు

సంతోషం కావాలి; ఒక ఆలోచనల్ని రేకెత్తించే కథ, ఎనుగంటి వేణు గోపాల్ గారి నుంచి

అదేమి చిత్రమో, నేమాని సుజనా దేవి గారు: పాలకులకి ప్రజల వోట్లే తప్ప వారి పాట్లతో పని లేదంటుంది గేయం. ఈ గేయం ఎప్పుడు 'నేశారో ' కానీ, ఎప్పటికీ సత్యమే. ఈమె తెలుగులో తెలంగాణంలో రెంటిలోనూ చక్కగా రచన చేయగలరని నిరూపించారు.

ఔన్నత్యం, సుబ్బలక్ష్మి గారు: ఏది ముఖ్యం; ప్రేమా, క్షమా, క్రమశిక్షణా అని ఆలోచన రేకెత్తించే కథ

ప్రసన్న, కొమరవోలు సరోజ గారు: ప్రశ్నార్ధకం గానే మిగిలిపోయిన ఓ ప్రసన్న కథ

శ్రీనివాస్ గారి "కరోనాక్రోశం" సందర్భోచితం

ప్రకాశం పంతులు గార్ని మర్చిపోవద్దని హెచ్చరించారు Dr. రమ్య గారు

రైతు పరిస్థితి – అద్దేపల్లి జ్యోతి గారి కవిత.


**సంపాదక వర్గం**

**ఊటుకూరి విజ్ఞాన్ కుమార్ (సంపాదకులు), ఉప్పల అనంత సుధాకర్**

**లంకా వేంకట కృష్ణా రావు, బొగ్గవరపు లవ కుశ, తాడేపల్లి కుమార్**

**తెలుగు కళా సమితి ప్రతినిధులు**

**దరిసిపూడి ఉష (ఉప-సంపాదకులు ), దశిక యశోద, పారా అను**

# విషయ సూచిక

అధ్యక్షురాలి తొలి పలుకు 3

సంపాదకీయం 4

తెలుగు కళా సమితి కార్యవర్గం 6

**మాతృ హృదయము** - వేముల సుధాకర్ 8

**గాలివాన** - దేవులపల్లి దుర్గాప్రసాద్ 13

**తేడా** - యలమర్తి అనూరాధ 16

**రైతు పరిస్థితి** - అద్దేపల్లి జ్యోతి 16

**సామెతలు** - దరిసిపూడి ఉష 17

**నాకు నచ్చిన పద్యం** - కాశీనాధుని రాధ 18

**సామెతలూ, మూలాలూ, సమాధానాలు**

బండారు రాజారావు గారి సమస్యలకి పోలేపల్లి సుహాసిని గారి సమాధానాలు 20

**సంతోషం కావాలి** - ఎనుగంటి వేణుగోపాల్ 23

**అదేం చిత్రమో** - నామని సుజనాదేవి 26

**ఔన్నత్యం** - ఆకెళ్ళ వెంకట సుబ్బలక్ష్మి 28

**కరోనా కోరల్లో జీవన సమరం** - తోడుపునూరి శ్రీనివాస్ 30

**టంగుటూరి ప్రకాశం పంతులు** (మే 20, పంతులుగారి వర్ధంతి) 32

**ప్రసన్న (కథ )** - కొమరవోలు సరోజ 35

**TFAS Events (June – August 2020)**

Free Virtual COLLEGE COUNSELING Program (July 26, 2020) 10

Free Virtual IMMIGRATION WEBINAR (Aug 9, 2020) 12

**Opinions expressed in this volume are those of the authors and not of TFAS**

# Telugu Fine Arts Society

## Board of Trustees : 2020 - 2022




Sreedevi Jagarlamudi
President



Bindu Yalamanchili
Vice President



Usha Darisipudi
Secretary



Jyothi Gandi
Treasurer



Anu Para
Cultural Chair



Anuradha Dasari
IT Chair



Yashoda Dasika
Youth Chair



Srinivas Cheruvu
Membership Chair



Ravi Annadanam
Community Chair


## Advisory Board




Anand Paluri
Chair



Ram Kolluri
Member



Sudhakar Rayapudi
Member



Dr. Janani Krishna
Member



Hari Eppanapally
Member


## Telugu Jyothi


Vignana Kumar Utukuri
Editor



# తెలుగు కళా సమితి

# Telugu Fine Arts Society

## 2020 దీపావళి తెలుగు జ్యోతి ప్రత్యేక సంచిక: పోటీ ప్రకటన

### తెలుగు కథలకీ కవితలకీ వంటలకీ మళ్ళీ స్వాగతం

**బహుమతులు:** కథలకి $100, $50; కవితలకి $50, $25

**వంటల పోటీలకి:** $50, $25 బహుమతులు

కరోనా వైరస్ మహమ్మారి ధర్మమా అని పిల్లలూ పెద్దలూ అందఱూ కొత్త కొత్త పనులు చేశారూ, కొత్త కొత్త వంటలు కనిపెట్టారు.

**ఆ నేపథ్యంలో ఈ ఏడాది మూడు వంటల పోటీలు**

**18 ఏళ్ళ లోపు యువతీ యువకులకు:** baking తో ఏమైనా కొత్త వంటకాలు కనిపెట్టారా చెప్పండి.

**నలభీములకు:** చద్ది (అంటే ఫ్రిజ్ లోంచి తీసిన నిన్నా మొన్నటి Left overs) పదార్థాలతో నోరూరించే కొత్తవైన మన తెలుగు వంటకాలేమైనా సృష్టించారా?

**మహిళా పాక ప్రవీణులకు:** ఏవైనా 'అప్రాచ్య' పరికరాలు (అంటే Waffle Iron, Air Fryer, Rotisserie లాంటివి) వాడి మన తెలుగు వంటకాలు చేసే పద్ధతులేమైనా కనిపెట్టారా వ్రాయండి.

**రచనలైనా, వంట పద్ధతులైనా September 15, 2020 లోపల tjarticles@tfas.net కి పంపండి.**

**పోటీలకి కాకుండా సాధారణ ప్రచురణ కోసం:**

* మీ పిల్లల చేత తెలుగులో కానీ English లో కానీ పసందైన కథలూ కబుర్లూ ఏవైనా వ్రాయించి పంపండి.

**రచనలకి కొన్ని షరాలు:**

- రచనలు Unicode లో కానీ లేఖిని లాంటి utility లో కానీ టైపు చేసి పంపాలి.
- కథలు single space లో నాలుగు పేజీలు మించ కూడదు. మీ రచనతో పాటు మీ ఊరూ, పేరూ, చిరునామా, email address, మీ పరిచయం, ఇది మీ సొంత రచన అనీ, మఱింకెక్కడా ప్రచురించలేదని మీ ధ్రువీకరణ పంపాలి.
- బహుమతి పొందని రచనలని వీలుని బట్టి తెలుగు జ్యోతిలో సాధారణ ప్రచురణకి వాడతాము.
- ఇప్పటి దాకా తెలుగు జ్యోతికి పంపిన రచనలేవీ ఈ సంవత్సరం పోటీలో మళ్ళీ పరిశీలించము.
- తెలుగు కళా సమితి (TFAS) కార్య వర్గ సభ్యులూ, తెలుగు జ్యోతి సంపాదక సమితి సభ్యులూ, వారి కుటుంబ సభ్యులూ బహుమతులకి అర్హులు కారు.

### మఱిన్ని వివరాలకి సంప్రదించండి

| | | | |
|---|---|---|---|
| ఊటుకూరి విజ్ఞాన్ కుమార్ | 973 525 5201 | జాగర్లమూడి శ్రీదేవి | 732 470 7055 |
| ఉప్పల సుధాకర్ | 732 491 6503 | దరిసిపూడి ఉష | 732 718 4184 |
| తాడేపల్లి కుమార్ | 732 586 9320 | పొరా అనూరాధ | 201 312 5335 |
| లంకా కృష్ణా రావు | 973 756 5903 | దశిక యశోద | 908 304 3710 |
| బొగ్గవరపు లవ | 732 668 2935 | | |

# మాతృ హృదయము

వేముల సుధాకర్

పసివానిగా ముద్దొస్తున్న నిన్నుచూచీ
మురిసింది నాడు
మొద్దు పని చేస్తున్న పెద్దోడి వైన నిన్ను చూసి
తల్లడిల్లి పోతున్నదోయి నేడు

తల్లి హృదయము అంతే అర్థము చేసుకోరూ
ఏమి అన్నా అదీ నీ బాగుకే అని.
ఏమన్నా భవిష్యత్ ఎలా ఉంటుందో
అనే బెంగతోనే.


రాత్రి ఆలస్యంగా పడుకుని ఆలస్యంగా
నీవు పోద్దెక్కినా నీవు లేవలేకున్నా
తను మాత్రం తనయుని క్షేమానికి
అలసిన ఆలస్యంగానే పడుకున్నా,
పూజ కోసం దేవుని కరుణ కోసం
నీ కంటే ముందే మేల్కొంటుంది
అదిరా తల్లి హృదయం.

రుచించని బాధ పడే మాటలను నీవు అన్నా,
రుచిగా వండి పెడుతుంది
కడుపు నిండా నీవు తింటుంటే
పులకరించి పోతుంది
అదిరా తల్లి హదయం

కళ్ళు తెరిచి తల్లిని సంతోష పెట్టరా
మంచి మాటల మనసు పెట్టీ వినరా
నిత్య కృత్యంలా నియమాల బ్రతకరా
తల్లడిల్లుతున్న మాతృదేవత కు ఊరట నివ్వరా
పనిలో రాటు దేలుతూ
నలుగురిలో మంచి పేరు తెస్తూ మురిపిస్తూ.

నీ సుఖం లోనే తన సుఖం చూసుకుంటుంది.
పుడమి లాంటిది తల్లి
పాపులను మోసినట్టు పుడమి
నీవే లాంటి వాడివైనా పడి ఉంటుందీ
అన్నీ భరిస్తుంది

మారరా, మాతను చేర దీయరా
బ్రతుకును పునీతం చేసుకో
అమ్మను చూసుకో
నాన్న లేకున్నా ఉన్నా.



తెలుగు కళా సమితి

# Telugu Fine Arts Society

A 501 (c) Non Profit Org, Tax ID : 22-2534166, www.tfasnj.org

**New Jersey**

**Free VIRTUAL**

# COLLEGE COUNSELING

**Date: 7/26/2020 Time: 3 PM**



**Presenter**

**Ammu Venkata Vidyasagar**

*Special Session for*
*K-12 and High School Students & Parents*

- Holistic approach to successfully preparing and applying for colleges
- Overview of college admission process for parents/students of 6-12 grades.

## INTERACTIVE Q&A with student mentors



**Swetha**
Harvard



**Bhargavi**
Kellogg-NWU



**Navya**
Univ. of Delaware



**Natasha**
Drexel BS/MD



**Adithya**
Sterns NYU



**Akhila**
Johns Hopkins Univ.

**Register for the event @ tfasnj.org**

**For additional information:**

| | | | | | |
|---|---|---|---|---|---|
| Sreedevi Jagarlamudi | 732-470-7055 | Bindu Yalamanchili | 908-240-3167 | Usha Darisipudi | 732-718-4184 |
| Jyothi Gandi | 732-208-9599 | Anuradha Para | 201-312-5335 | Anuradha Dasari | 908-907-1502 |
| Srinivas Cheruvu | 732-447-6686 | Yasoda Dasika | 908-304-3710 | Ravi Annadanam | 917-355-5503 |

# Free Virtual COLLEGE COUNSELING Program

By TFAS (July 26, 2020)

తెలుగు కళా సమితి (TFAS), న్యూజెర్సీ వారు College Counselling పేరుతో అమెరికాలో నివసించు K -12 School తెలుగు విద్యార్థులకు అమ్ము విద్యాసాగర్ గారు మరియు Student mentors తో కలిసి July 26th నాడు Virtual event నిర్వహించారు. TFAS YouTube channel లో ఈ కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం జరిగింది. Over whelming response తో.. 100 మందికి పైగా హాజరు అయిన ఈ సదస్సులో మొదట TFAS అధ్యక్షురాలు జాగర్లమూడి శ్రీదేవి గారు అందరినీ స్వాగతించి, కార్యక్రమమును ప్రారంభించి.. ముందుగా కొత్త కార్యవర్గం TFAS ఉపాధ్యక్షులు యలమంచిలి బిందు, కార్యదర్శి దరిసిపూడి ఉషా, కోశాధికారి గండి జ్యోతి, Events Chair పారా అనూరాధ, IT Chair దాసరి అనూరాధ, Membership Chair చెరువు శ్రీనివాస్, Youth Chair దశిక యశోద, Community Chair అన్నదానం రవి గార్లను అందరికీ పరిచయం చేసారు. విద్యాసాగర్ గారిని, ఆరుగురు Student mentors శ్వేత, భార్గవి, నవ్య, నటాష, ఆదిత్య, అఖిలలను ఆహ్వానించారు.

శ్రీ విద్యాసాగర్ గారు College Admission కొరకు High School విద్యార్థులు తీసుకోవలసిన courses గురించి సమగ్రముగా వివరించారు. US లో ఉన్న వివిధ Ivy League Schools ఏ major కు ప్రసిద్ధమో, ఎటువంటి courses తీసుకుంటే, Ivy League Schools లోనికి ప్రవేశము సులభమవుతుందో చాలా చక్కగా వివరించారు.. TFAS Advisor కొల్లూరి రామ్ గారు ఎటువంటి Colleges లో తక్కువ Fee కు మంచి courses offer చేస్తారో సోదాహరణంగా వివరించారు.

యశోద గారు students మరియు mentors ను సమన్వయపరచి చక్కని కార్యక్రమమును రూపొందించుటలో ఎంతో సహాయపడ్డారు. శ్రీదేవి గారు Students అందరికీ ఎంతో ఉపయుక్తమైన ప్రశ్నలను పొందుపరచి Mentors ను అడిగారు. Mentors చక్కని సమాధానములతో వివరించారు. యలమంచిలి బిందు, గండి జ్యోతి, దశిక యశోద మరియు చెరువు శ్రీనివాస్ గారు కార్యక్రమమునకు register చేసుకున్న వారి నుంచి వచ్చిన ప్రశ్నలు అమ్ము విద్యాసాగర్ గారికి అందచేసారు. దాసరి అను, పారా అనురాధ మరియు అన్నదానం రవిగారు సాంకేతికముగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా పర్యవేక్షించారు. ఈ కార్యక్రమము upcoming College students కు ఎంతో ఉపయోగకరమని పలువురు మెచ్చుకున్నారు.

కార్యదర్శి దరిసిపూడి ఉష అమ్ము విద్యాసాగర్ గారికి, కొల్లూరి రామ్ గారికి, Student mentors కు, Past TFAS BOT Vasant Tanna గారికి, కార్యక్రమమును వీక్షించిన అందరికీ, TFAS బృందము తరపున కృతజ్ఞతలు తెలియచేసారు.

తెలుగు కళా సమితి

# Telugu Fine Arts Society

A 501 (c) Non Profit Org, Tax ID : 22-2534166, www.tfasnj.org

**New Jersey**

**Free VIRTUAL**

# Immigration Seminar

## Latest Updates on

# F & H VISAS



**Akshat Tewary,** Esq
Law office of Kamlesh Tewary P.C.

**Date:** 8/9/2020, Sunday **Time:** 3 PM

## Find out ..

- *How does Trump's June 22, 2020 executive order impact H/L/J visas?*
- *Can F-1 students take courses online? If so, to what extent can the coursework be online?*
- *How will the expected furlough of USCIS workers impact case processing?*
- *What additional changes can we expect in the near future?*

*And many more…*

**Please register for the event at our website tfasnj.org**

**For additional information:**

| | | | | | |
|---|---|---|---|---|---|
| Sreedevi Jagarlamudi | 732-470-7055 | Bindu Yalamanchili | 908-240-3167 | Usha Darisipudi | 732-718-4184 |
| Jyothi Gandi | 732-208-9599 | Anuradha Para | 201-312-5335 | Anuradha Dasari | 908-907-1502 |
| Srinivas Cheruvu | 732-447-6686 | Yasoda Dasika | 908-304-3710 | Ravi Annadanam | 917-355-5503 |

# Free Virtual IMMIGRATION WEBINAR

## By TFAS (Aug 9, 2020)

New Jersey తెలుగు కళా సమితి (TFAS) వారు immigration Webinar Session పేరుతో H1 Visa holders, F1 students కు immigration Lawyer Mr Akshay Tewary తో Aug 9th నాడు virtual event నిర్వహించారు. TFAS YouTube Channel లో ఈ కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం జరిగింది.

ఈ సదస్సు లో మొదట TFAS President జాగర్లమూడి శ్రీదేవి గారు కార్యక్రమమును ప్రారంభించి.. ముందుగా TFAS Committee ఉపాధ్యక్షులు యలమంచిలి బిందు, కార్యదర్శి దలిసిపూడి ఉషా, కోశాధికారి గండి జ్యోతి, Events Chair పారా అనూరాధ, IT Chair దాసరి అనూరాధ, Membership Chair చెరువు శ్రీనివాస్, Youth Chair దశిక యశోద, Community Chair అన్నదానం రవి గార్లను అందరికీ పరిచయం చేసారు.

Mr. Tewary తో కార్యక్రమమునకు సంధానము చేస్తున్న అన్నదానం రవి Mr. Tewary ను సదస్సుకు ఆహ్వానించారు. Pandemic situation లో Hi and F1 visa holders ఎదుర్కుంటున్న సమస్యలు, వాటి పరిష్కారములను Mr. Tewary సూచించారు. Register చేసుకున్న participants నుంచి వచ్చిన ప్రశ్నలను TFAS Committee సభ్యులు Mr. Tewary కు అందచేసారు. వాటికి సమాధానములను Mr. Tewary చక్కని రీతిలో వివరించారు. పలువురు హాజరు అయిన ఈ కార్యక్రమము Hi Visa Holders, F1 Students కు ఎంతో ఉపయోగకరమని అందరూ మెచ్చుకున్నారు.

Secretary దలిసిపూడి ఉష ఎంతో ఉపయుక్తమైన కార్యక్రమమును నిర్వహించిన immigration Lawyer Mr. Tewary గారికి, కార్యక్రమమునకు విచ్చేసిన past TFAS BOTs Uma Makham, Vasant Tanna గారికి, కార్యక్రమమును వీక్షించిన అందరికీ, TFAS బృందము తరపున కృతజ్ఞతలు తెలియచేసారు.



# గాలివాన

## దేవులపల్లి దుర్గాప్రసాద్

"అదేట్రా, గంగారాం ఈరోజింకా కొట్టు తీయలేదేటి? "

"నిన్న రాత్రి గాలి వానకి ఆడిల్లు ముందర సెట్లు పడిపోయినాయట్రా! అవన్నీ తప్పించి రాడానికి కొంతాలీసం అవుద్దిలే"

"అబ్బ ఈడిచ్చే టీకి పొద్దుగాలే అలవాటు పడిపోనాం. అది గొంతు దిగందే ఏపనీ సెయ్య బుద్ధి కాదు."

ఆ సత్తుపల్లి లాంటి పల్లెటూల్లో గంగారాం పాకా విలాసే పెద్ద కాఫీ ఓటేలు. పక్కనే గోదారమ్మ పారుతున్నా ఆ గంగ నీళ్ళ కన్నా ఆ ఊరి వాళ్ళకి గంగారాం పోసే టీ నీళ్ళే ఎంతో ఇష్టం. దీనికి తోడు తను వేసే సామాసాలు, ఆలూ బొండాలూ, పూరీలు, పరోటాలు లాంటివి ఆ ఊరివారు అంతకు ఎరగని ఉత్తరాది వంటకాలు. అవి బాగా రుచికరంగా అందించడంతో, గంగారాం పాకా విలాస్ కి ఆ ఊర్లోనే కాదు, చుట్టుపక్క పల్లెటూళ్ళలో కూడా గొప్ప పేరొచ్చేసింది. ఇదిగో ఆ రోజు మూసిఉన్న ఆ పాకా విలాస్ ముందు చేరిన గ్రామస్తుల కబుర్లివి.

"అదేటి మంత్రమేస్తాడో కానొరేయ్, ఈ హిందీ వోడు గొప్పగా టీ పెడతాడ్రా"

"ఆడింకా హిందీ వోడేటీ, మనకన్న తెలుగు బాగా మాటాడేస్తుంటే."

"ఒరేయ్, హైద్రాబాద్ లో అదేటో చాయ్ లో నల్లమందు కలిపేస్తారని ఇన్నాను. ఈడు కూడా అలాంటిదేటి సెయ్యట్లేదు కదా."

"ఒరేయ్, అలాగైతే, నల్లమందుతో కలిపి మనకి రెండు రూపాయలకేటీ ఎలా ఇవ్వగలడ్రా? ఆడి టెక్నిక్కులు ఏటో ఆడికుంటాయ్. హిందీ ఓడుకదా!. అదిగో వస్తనాడు. ఆడినే అడిగేద్దాం."

గంగారాం వచ్చి ఆ పాకా విలాస్ తలుపులు తీసి, టీ తయారీకి అన్నీ సర్దుకుంటున్నాడు.

"ఏం గంగారాం, ఇల్లు ఎలా ఉంది?"

"ఇల్లు బానే ఉంది భాయ్. ఇంటి చుట్టూనే బోల్డన్ని చెట్లు పడి పోయాయి. వాటిని నరికి పడేసి, దారి చేసుకు రావడమే కష్టమయింది."

"నీకు ఓటల్ కి ఇంటికి పొయ్యిలోకి కూడా బాగా దొరికుండాలే కలప"

"ఆ ఏం దొరకడం భాయ్! ఆ పుల్లలన్నీ దాచాలా. ఎండబెట్టుకోవాలా! అబ్బో చాలా పెద్ద పని అది."

"చూసావా, మనోడు! అలా పెద్ద పనులు చేసే ఇంటిపక్కన అంత పెద్ద కర్రల గిడ్డంగి తయారు చేసాడు." అని నవ్వుతున్నాడు అక్కడకొచ్చిన గ్రామస్తుడు. అందరూ అతని నవ్వుతో శృతి కలిపారు. గంగారాం ఇంతలో టీలు గ్లాసుల్లో పోసుకొచ్చి అందరికీ ఇచ్చాడు.

నిజానికి గంగారాంకి వానాకాలంలో వచ్చే గాలీ వానలు సిరుల జల్లులే. ప్రతి ఏడూ అలా గాలి వానలకి పడిపోయే చెట్ల కొమ్మలు, మానులు నరికి తన ఇంటిపక్కన పోగేస్తాడు. అందులోంచే తన హోటల్ కి ఇంటికి వంటచెరుకు తీసుకుంటాడు. ఊరిలో ఇంకెవరికి అవసరమున్నా కాదనకుండా ఇస్తాడు. అందరూ గేస్ పొయ్యిలకి అలవాటు పడిపోవడంతో గంగారాం ని వంట చెరకు అడిగేవారు తక్కువే. ఊరిలో ఎమైనా సంతర్పణలైతే మాత్రం గంగారాం వంటచెరకు వాడాల్సిందే.

అప్పుడప్పుడు ఇంట్లోవాడే గృహోపకరణాలకి వాడే కలప దొరికితే అది జాగ్రత్త చేసి ఊరి బడికి, గుడికి సామాగ్రి తయారు చేయించి ఇస్తాడు.

ఈ విధంగా గాలివానలు గంగారాంకి కలిసివస్తున్నాయి. ఇల సాఫీగా సాగిపోతున్న గంగారాం జీవితంలో ఒక అనుకోని సంఘటన గాలివానలా గందర గోళం రేపింది.

★★★★★★★★★★★★★★★★★★★

ఒకరోజు పొద్దున్నే ఆ ఊర్లో వడ్రంగి పనులు చేసుకునే హనుమంతు గంగారాం హోటల్ లో టీ తాగడానికి వచ్చాడు.

"గంగారామూ, మన పంచాయితీ ఆఫీస్ కి రెండు కుర్చీలు కావాలంటన్నారు. నీ దగ్గిర అందుకు పనికొచ్చే కలపేదైనా ఉందేటి?" అడిగాడు హనుమంతు.

"అప్పుడెప్పుడో ఆర్నెల్ల క్రితం గోదారమ్మ ఒరద ఎక్కువైనపుడు కొన్ని దుంగలు కొట్టుకొచ్చినయ్. ఆ రోజు నేనూ,మనవోళ్ళు ఇద్దరం కలిపి ఒడ్డుకి చేర్చి నా దగ్గిర పెట్టేం. కాని వాటిమీద సానా కర్రలు పేరుకు పోయాయి. ఇంటికెళ్లి నువ్వే చూసుకో" అన్నాడు గంగారాం.

"అలాగైతే. సాయంత్రం వస్తాలే." అని వెళ్ళబోతున్న హనుమంతును ఆపి, " ఇదిగో ఎలితే ఇప్పుడే యెల్లు. లేదా రేపు పొద్దున్న రా. ఎప్పుడైనా పగలే సూడు. కర్రల పోగులు కింద కదా పాములేటైనా సేరాయోమో. జాగ్రత్తగా సూడాలా. నీతోపాటు ఎవర్నైనా తీసుకెల్లు."సలహా ఇచ్చాడు గంగారాం.

"ఐతే ఇప్పుడే యెల్తాలే.నానొక్కడినీ సాలు. ఈ ఊరి పాములు నాకేటి కొత్తేటి?" అని హనుమంతు గంగారాం ఇంటి వైపు నడక సాగించాడు.

ఒక గంట గడిచిన తరువాత హనుమంతు పరుగు లాంటి నడకతో రొప్పుతూ గంగారాం దగ్గరికి వచ్చాడు.

"ఓయ్ గంగారాం! ఇలా రా! అర్జెంట్గా బయటకి రా" అని పిలిచాడు.

"ఉండుండు. ఇదిగో సామాసాలు ఏపుతున్నాను. దొరింకిందా నీక్కావాల్సిన కలప?"

"నీ ఏపుల్లు దొంగలు తోలా.సానా అర్జెంటయ్యా. నువ్విలా రా." అని పిలిచాడు హనుమంతు బయట ఉండి.

అప్పటికే టీలు తాగేసి డబ్బులిస్తున్న ఇద్దరు, " ఇగో గంగారాం, ఆడు పెద్ద తాగుబోతెదవ. డబ్బుల కోసం ఏదో ప్లాన్ సేస్తున్నట్టున్నాడు. ఆడి వలలో నువ్వు చిక్కమాక" అని హెచ్చరించారు.

పొయ్యి కిందన కాలుతున్న రెండు కర్రలు తప్పించిమంట తగ్గించి బయటకి హనుమంతు దగ్గరికి వెళ్ళాడు గంగారాం. గంగారాం చెవిలో ఏదో చెప్పాడు హనుమంతు. అది విన్న గంగారాం ముఖంలో రంగులు మారాయి. "ఆ అలాగా పద నేనూ సూస్తాను."అంటూ హడావుడిగా పొయ్యి ఆపేసి, హోటల్ కట్టేసి ఇంటి వైపు పరుగు తీసాడు హనుమంతుతో సహా.

కర్రల గుట్ట దగ్గరికి వెళ్ళారు. వెనకకి తీసుకెళ్ళి తను చూసినది గంగారాం కు చూపాడు హనుమంతు. అక్కడ నల్లటి రెండు దుంగలు ఉన్నాయి. వాటి మీద ఇంకా చాలా దుంగలు, కర్రాలు ఉనాయి .

"ఇయా? ఇవి మేము తెచ్చినవి కాదు హనుమంతు. ఇదిగో ఈపైన ఉన్నవి, అయి మేము తెచ్చినవి." అంటూ చూపించాడు గంగారాం.

"మీరు తెచ్చినా తేక పోయినా అయి మన దగ్గర ఉండకూడదు. ఎర్రచందనం మన దగ్గిర దొరికిందంటే అది పెద్ద నేరం. జైలుసిచ్చ కాయం"

హనుమంతు మాటలకి గంగారాం కంగారు పడ్డాడు. "అదేంటయ్యా, నాకు తెలీకుండా నా కట్టెల కిందన ఎవడు తెచ్చి ఎట్టేసాడీటిని?"

"ఈ విషయం మరెవరికీ తెలియకుండా చూసుకోవాలి మనం. లేదా ఎవుడైనా పోలీసులకి సెప్పేసాడంటే సానా ప్రమాదం."

"నువ్వుండవయ్యా. కంగారు పెట్టేయకు. ఇదిప్పుడే మన ప్రెసిడెంట్ కి సెప్తాను."

"ఆడు పరమ మాయగాడు. నీ దగ్గిర ఈ దుంగలు కొట్టేసి, సల్లగా అమ్మేసుకుని, ఏటైనా కేసైతే నీ పేరు చెప్పి తప్పించుకుంటాడు.అయినా గంగారాం, ఈటి ఇలువ ఎంతుంటాదో తెల్సునా? కోట్లుంటాది. మనకి దొంగ సరకు కాబట్టి ఎంతలేదన్నా ఎనభై లచ్చలన్నా రావచ్చు."

"మనకి రావడమేటి?"

"నేను ఈటిని అమ్మించే ఏర్పాటు సేస్తాను. నువ్వేం కంగారు పడకు. నీకు నాకు చెరి నలభై లచ్చలు. సరేనా?" అన్నాడు హనుమంతు.

"అమ్మో, నాకేటీ వద్దబ్బా. అయినా ఇక్కడ ఎవడెట్టాడో ఆడే సూసుకుంటాడులే. మనకేటీ తెలీనట్టే వదిలేద్దాం."

"అంతవరకూ ఈ ఇసయం పోలీసులకి తెలియకుండా ఉండాలి కదా?"

"అయితే నేనే ఎల్లి సెప్పేత్తాను"

"అయినా నువ్వు సెప్తే ఆల్లు ఇనేసి వదిలేత్తారనుకుంటన్నావా? ఇలా ఎన్నాల్ల బట్టి సాగుతోందని నిన్ను టేషన్లోనే కుల్ల బొడిసేస్తారు."

"ఓర్నాయనో ఇప్పుదేటి దారి?" అంటూ గంగారాం దిగాలు పడిపోయి అక్కడున్న కర్రలమీద కూర్చుండిపోయాడు.

"ఇగో గంగారామూ, నువ్వెవరికీ ఏటీ సెప్పమాకు. నేనిప్పుడే కాకినాడెల్లి సరైన బేరం కుదుర్చుకొత్తాను." అని వడి వడిగా అడుగులు వేస్తూ హనుమంతు వెళ్ళిపోయాడు.

★★★★★★★★★★★★★★★★★★★★★★★★★

రెండు నెలలయింది. హనుమంతు జాడ లేదు. దినదిన గండంగా రోజులు గడుపుతున్నాడు గంగారాం. అన్యమనస్కంగా ఉండడంతో,పని మీద తగిన శ్రద్ధ లేదు. తను ఇచ్చే చాయ్ బాలేదంటూ చెప్తున్నారు గ్రామస్తులు.

ఒక రోజు సాయంత్రం సంధ్య చీకట్లు ముసురుకుంటున్నప్పుడు తనతో ఒక వ్యక్తిని తీసుకు వచ్చాడు హనుమంతు. అతను తమిళుడు. ఎర్రచందనం అక్రమరవాణాలో ఆరితేరినవాడని చెప్పాడు హనుమంతు.

"బయనాగా పది లచ్చలు ఇత్తన్నారు. నీకు నాకు చెరి ఐదు. సరుకు వాల్ల ఊరు చేరుకున్న తరువాత, మిగతా డబ్బు ఇత్తారట."

"నాకేటీ వద్దు హనుమంతు.అయి అక్కడనుండి తీయించెయ్ చాలు" అన్నాడు గంగారాం.

"అమ్మ.అదెలా కుదురుతుంది? ఇసయం నీకూ తెల్సు కదా. నువ్వు కూడా డబ్బులు తీస్కుంటేనే మాకు నీమీద నమ్మకం. ఇందులో మాతో కలవక పోతే నువ్వే పోలీసులకి సెప్పేస్తావేటో?" ఇరకాటంలో పడ్డాడు గంగారాం.

"ఇగో రెండు రోజుల్లో ఈ అరవోడు నేను కల్సి గోదార్లోనే రాతిరేల దుంగల్ని కొంతదూరం తోసుకెల్తాం. అక్కడకి ఆల్ల లారీ వస్తాది." అని చెప్తూ పది లక్షలు గంగారాం చేతిలోపెట్టాడు.

'ఐదే కదా!" అన్నాడు గంగారాం. "నాదికూడా నీదగ్గిరే ఉంచు. పని అయిన తర్వాత మనం లెక్కలు సూసుకుందాం".

★★★★★★★★★★★★★★★★★★★★★★★

మరి రెండు రోజుల తరువాత, అల్పపీడనం ప్రభావంతో భారీ వర్షాలతో మళ్ళా గోదారి పోటెత్తింది. తుపాన్ భీకర గాలులకి చెట్లు చేమలు విరుచుకు పడ్డాయి.

నాలుగు రోజుల తర్వాత తెరిపిచ్చింది. గంగారాం యధా ప్రకారం పడిపోయిన చెట్ల కొమ్మలు మానులు నరుకుతున్నాడు. కట్టెల గుట్ట దగ్గరికి వెళ్ళి చూశాడు. ఎర్రచందనం దుంగలు లేవు. మనసు ప్రశాంతమయింది.

హోటల్ దగ్గర టీలు అందిస్తున్నాడు. అక్కడకి చేరిన గ్రామస్తులు కబుర్లు చెప్పుకుంటున్నారు. "అరేయ్ ఇన్నావా? మన హనుమంతు గాడు లేడూ, అదేరా ఆ వడ్రంగి పనులు సేసేఓడు" "ఆ ఏటయ్యిందాడికి? "

"ఆడూ మరో అరవోడూ కల్సి ఎర్రచందనం దుంగలు దొంగతనంగా గోదాట్లో తోలుకెల్తనారట. మరి అపుడే గోదారికి పోటొచ్చీసింది. దానికి వరదలో కొట్టుకొచ్చిన పాములు కాటేసేసినాయట. ఆల్లు ఆ దుంగలనట్టుకునే అలా సచ్చిపోయారట."

అది విన్న గంగారాం మనసు మనసులో లేదు. ఆ వార్త నిజమో కాదోనని మరి కొంతమంది నడిగి రూఢి చేసుకున్నాడు. తిండి సయించలేదు. తనదగ్గరున్న పది లక్షలూ పది తలల నాగు పాముల్లా అనిపించసాగాయి.

గంగారాం పాకా విలాస్ దగ్గర ఆ రోజు మరలా సందడిగా ఉంది.

"ఇగో ఇది విన్నారా, మన కల్యాణ వెంకటరమణమూర్తి గుడి హుండీలో ఎవరో పది లచ్చలు ఏసేరట."

"అబ్బ! ఏట్రా ? ఎవరది అంత డబ్బున్న దొర మన ఏరియాలో? "

"అంతే కాదు.ఆ సచ్చిపోయిన హనుమంతు ఇంట్లో ఎవరో రెండు లచ్చలు పడేసి పోయారంట"

"ఆడెవడో డబ్బునోడ్డే కాదు. మనసునోడ్డు కూడా. డబ్బుంటే మాత్రం, మనసుండొద్దూ? మన గంగారాం లాంటి ఓడే, ఆడెవడో."

"అవును.ఒకోసారి టీకి డబ్బుల్లేవంటే. దానిదేముంది భాయ్ అంటూ ఫ్రీ గానే ఎంతమందికో టీ పోస్తాడు కదా మనోడు"

"ఆహా సానా బాగుంది.ఆ మహాత్ముడెవరో మా ఇంట్లో కూడా రెండు లచ్చలు ఏసేస్తే బాగుండు."

"అయినా గంగారామూ, ఆ మద్దెన నువ్వు పెట్టే టీ పాడయిందయ్యా.ఇపుడు మల్లా బమ్మాండంగా పెడతన్నవ్. ఏటి నల్లమందు ఏటైనా కలుపుతున్నావా?"

ఆ మాటలకి గట్టిగా నవ్వేసాడు గంగారాం. " అంతా ఆ గోదారమ్మ చలవ భాయ్. మీ గోదారోల్లు మహ మంచోరు. మీకెపుడూ మంచే జరుగుతాది" అన్నాడు.

"చూసేవా ఈ హిందీ ఓడి తెలివి. నిజం చెప్పడు. అబద్ధం చెప్పడు." అన్నారెవరో నవ్వుతూ.

గంగారాం మనసు ఇపుడు తేలికగా ఉంది. పది లక్షలు హుండీలో వేసినతరువాత, హనుమంతు కుటుంబానికి సాయం అందించిన తరువాత. ఇంతకీ తన కట్టెల గుట్టకింద ఆ ఎర్రచందనం దుంగలు దాచిందెవరో ఇప్పటికీ తెలియలేదు గంగారాంకి. తెలిసిన హనుమంతు చచ్చిపోయాడు.

# తేడా

**యలమర్తి అనూరాధ**

అప్పుడు అబ్బాయిలు
ఇప్పుడు అమ్మాయిలు
భవిష్యత్తును ఎంచుకునే దిశలో
నిర్ణయాలు తీసుకునే దశలో
అరాయించుకోలేని పరిస్థితుల్లో
నేటి సమాజం

ఎందుకో ఈ అసమానతల పల్లకీలు
నీతుల్లో కూడా జెండర్ల
పరకాయప్రవేశాలు

సృష్టిలో సగమైనా
నిజ జీవితంలో లెక్క తక్కువే
బ్రతుకు చిత్రం మాత్రం విచిత్రమే
స్త్రీ సహనానికి నిలువెత్తు ప్రతిబింబం

అసహనం అంచులు తాకితే రుద్రకాళీ
అప్పుడూ ఇప్పుడూ
అభియోగాల మేళవింపులే
నిజం ఎంతో పడతులకే తెలియాలి

సమస్య అంతు చూడాల్సిందే
కాదనను నా కలికి నేస్తాలూ
తప్పుడు పనులకు మాత్రం దూరం

బుల్లితెర కళంకం మొత్తం
పడుతులకే ఆపాదం పరిమితం
ఔన్నత్యానికి ప్రాధాన్యత ప్రముఖం
ఏది ఏమైనా మంచికి
ప్రతిరూపంగానే మనం

---

# రైతు పరిస్థితి

**అద్దే పల్లి జ్యోతి**

రైతు సౌభాగ్యం మన దేశ సౌభాగ్యం
కానీ నాడు రైతు పరిస్థితి దీనాతి దీనం

ఆదుకొనే నాయక నాధుడేడి
రైతు పరిస్థితి మారకపోతే
మనకి తిండి గింజలెక్కడివి

హలం పట్టి పొలందున్ని కష్టించే
రైతన్నకి భరోసా ఏది

సారి అయిన వర్షాలు లేక దిగుబడి రాక
జీవితమే ప్రశ్నార్థకమై
అప్పుల వూబిలో నుండి బైటకి రాలేక

బ్రతుకు చాలించే రైతన్నల కష్టం తీర్చి
చేయూతనిచ్చి బ్రతుకు మీద ఆశ పెంచి

ఆసరాగా అండగా నిలబడదాం
రైతును రాజుగా మళ్ళీ చేద్దాం
మన దేశ భావితను కాపాడుకుందాం ..

# సామెతలు

**ఉష దరిసిపూడి**

- రొట్టె విరిగి నేతిలో పడ్డట్టు
- కంచు మ్రోగునట్లు, కనకంబు మోగునా?
- కోటి విద్యలు కూటి కొరకే
- కలిమిలేములు కావటి కుండలు
- చెప్పకురా చెడేవు, ఉరకకురా పడేవు
- నిజం నిలకడమీద తేలుతుంది
- అంత్య నిష్టూరం కంటే ఆది నిష్టూరమే మేల
- హనుమంతుని ఎదుట కుప్పిగెంతులా!
- కందకు లేని దురద బచ్చలికేమి
- ఇంట్లో ఈగలమోత బయట పల్లకీల మోత
- పెరుగుట విరుగుట కొరకే
- అంబలి తాగే వారికి మీసాలు యెగబట్టేవారు కొందరా
- అతి రహస్యం బట్టబయలు
- అనువు గాని చోట అధికులమనరాదు
- అభ్యాసం కూసు విద్య
- అమ్మబోతే అడివి కొనబోతే కొరివి
- ఆలూ లేదు చూలు లేదు కొడుకు పేరు సోమలింగం
- బయట పల్లకీల మోత ఇంట్లో ఈగల మోత
- ఇల్లు కట్టి చూడు పెళ్ళి చేసి చూడు
- ఇంట గెలిచి రచ్చ గెలువు
- ఇల్లు పీకి పందిరేసినట్టు
- ఎనుబోతు మీద వాన కురిసినట్టు
- చెవిటి వాని ముందు శంఖమూదినట్టు
- కందకు లేని దురద కత్తిపీటకెందుకు
- కత్తిపోటు తప్పినా కలంపోటు తప్పదు
- కుక్క కాటుకు చెప్పుదెబ్బ
- నీరు పల్లమెరుగు నిజము దేవుడెరుగు
- పిచ్చుకపై బ్రహ్మాస్త్రం
- పిట్ట కొంచెము కూత ఘనము
- ఆడబోయిన తీర్థము యెదురైనట్లు
- ఆడలేక మద్దెల వోడు అన్నట్లు
- ఆది లోనే హంస పాదు
- వాన రాకడ ప్రాణం పోకడ ఎవరికి తెలుసు
- కళ్యాణమొచ్చినా కక్కొచ్చినా ఆగదు
- మింగ మెతుకు లేదు, మీసాలకు సంపంగి నూనె
- ఆవు చేను మేస్తే, దూడ గట్టు మేస్తుందా?
- అబద్ధము ఆడినా అతికినట్లు ఉండాలి
- అడగందే అమ్మైనా అన్నం పెట్టదు
- అడ్డాల నాడు బిడ్డలు కాని, గడ్డాల నాడు కాదు
- ఏ ఎండకు ఆ గొడుగు
- నిజమాడితే నిష్టూరం
- ఇంటి పేరు కస్తూరి వారు ఇంట్లో గబ్బిలాల కంపు.
- అందితే జుట్టు అందక పోతే కాళ్ళు

# నాకు నచ్చిన పద్యం

**కాశీనాధుని రాధ , డోవర్ , న్యూజెర్సీ**

ఆంధ్రవాఙ్మయచరిత్రలో మహోన్నత ప్రతిభా సంపన్నులైన కవిరాజులతోబాటు, సాహితీసరస్వతి మకుటాన మాణిక్యాలై నిలిచిన రాచకవులు కూడా ఉన్నారు. అలాంటివాళ్ళలో కుమారసంభవకర్త నన్నెచోడుడు, ఆముక్తమాల్యదకర్త కృష్ణదేవరాయలు ముందుగా పేర్కొనదగినవాళ్ళు. ఈ కవిరాజులిద్దరూ, అన్వయకాఠిన్యతను తమ కవితాలక్షణాలలో ఒకటిగా చెప్పకుండానే చొప్పించి తమ రాచఠీవిని ప్రదర్శించుకున్నారు.

ఇప్పుడు మనం మాట్లాడుకోబోయే పద్యం నన్నెచోడుని కుమారసంభావంలోనిది. సాహితీ సమరాంగణ సార్వభౌముడైన రాయల వలె స్వర్ణయుగ ప్రతిష్టాపకుడు, కవిపండిత పోషకుడుగా పేరు పొందకపోయినా తొలిసారిగా సలక్షణమైన లక్షణాలతో ప్రబంధ రచనాధోరణికి శ్రీకారం చుట్టినవాడు నన్నెచోడుడు. ఇతని కుమారసంభవం నిస్సందేహంగా “ప్రతిభార్ణవోదీర్ణ రుచిరమైన కావ్యం”.

**క. కని కోపించెనొ కానక**
**ముని కోపించెనొ, మహోగ్రముగ నుగ్రుఁడు చూ**
**చినఁ గాలెనొ, చూడక యట**
**మును గాలెనొ, నాఁ గ నిమిషమున నఱఁ గాలెన్**

– కుమార సంభవం. పంచమాశ్వాసం . 51

అన్న పై పద్యం నాకు, మీకు నచ్చడమే మాత్రమే కాదు ఒకవేళ సాక్షాత్తు కుమారసంభవకర్త అయిన కాళిదాసు దిగి వస్తే, అతనికి కూడా బహుబాగా నచ్చేస్తుందని, నేను కాదు, మహామహులైన విమర్శకులెందరో చెప్పేరు.

ఏ విషయానికైనా సంగతి సందర్భం ఉండాలన్నారు. ముందుగా ఈ కందానికి ముందు ఏముందో చూసి ఆతర్వాత అందులో ఏముందో చూద్దాం. పంచమాశ్వాసంలోని ఈ పద్యంలో ఉన్నవి నాలుగు ముక్కలే కాని ముందు మాత్రం నాలుగాశ్వాసాలున్నాయి. వీటిలో మొదట సతీపరమశివుల ప్రణయం, గజాననుని జననం, గణాధిపత్యం, దక్షయజ్ఞం, సతీదహనం, పార్వతి జననం వరకు జరుగుతాయి. అటు తరువాత, హిమవత్పర్వతాన తపస్సు చేసుకోవడానికి వచ్చిన శివునికి పరిచర్యలు చేయడానికి హిమవంతుడు పార్వతిని నియమించడం జరుగుతుంది. ఈలోపున తారకాసురుడి వల్ల కలుగుతున్న బాధలను భరించలేక ఇంద్రాది దేవతలు బ్రహ్మదేవునితో మొరపెట్టుకుంటారు. పార్వతీ పరమేశ్వరులకి జన్మించే కుమారుని చేతిలో గాని తారకుడు చావడని బ్రహ్మసెలవిస్తాడు. అప్పుడు ఇంద్రుడు మన్మధుడిని రావించి, శివపార్వతులని కలపమని కోరుతాడు. మన్మధుడు అదెంత పని అని దంభాలు పలికి బయలుదేరుతాడు. ఇల్లాలు రతీదేవి హితవు చెప్పబోతుంది. “ఇంద్రుడు నీపై అసూయకొద్దీ ఈ నెపంతో నీ అడ్డుతొలగించుకోవడానికి పన్నిన పన్నాగం” అంటుంది. “శివునితో నీకు పోరేమిటి? ఆశివుని ధనువు మేరువైతే నీ విల్లు చెరుకుగడ, అతని శరం పాశుపతం, నీ బాణం తాకితే కందిపోయే కుసుమం. ఆతడు త్రిపురాంతకుడు, నీవు విరహులను వేధించేవాడివి. ఆ పరమశివుడికి నీకు హస్తిమశకాంతరం ఉంది నామాట విను. అసాధ్యుడైన ఆ శివుని సాధించే ప్రయత్నం మానుకో” అని బతిమాలింది, భయపెట్టింది. అయినా ఆ మాటలు పెడచెవిని పెట్టి బయలుదేరేడు ఆ మన్మధుడు.

పరమశివుడు హిమవంతం మీద తపోదీక్షలో ఉన్నాడు. అక్కడికి మన్మధుడికంటె ఒక అడుగు ముందుగానే వసంతశోభ వచ్చింది. కాని శివునితపస్సుకు ఆటంకం అయిన ఆ కోలాహలం అంతా, నంది కనుసన్నతో చిత్తరువులా స్తంభించి పోయింది. మలయపవనుడు కూడా దుమ్ముకొట్టుకుని పోయాడు. ఈ అపశకునాలని గమనించి మన్మధుడు జంకుతో తమాలపుతీగెలు దట్టంగా అల్లుకున్న అశోకవృక్షం చాటున దాగి పార్వతి రాక కోసం ఎదురుచూడసాగాడు. ఇంతలో కల్పవృక్షపు తీగెలా పార్వతి ప్రవేశించింది. రతిరాజు తన పని ప్రారంభించి ముందుగా ఉమాదేవి మీద, అటుతరువాత ఆ పినాకపాణి మీద పూబాణాలను

ప్రయోగించాడు. దానితో ఆ అచలాత్ముడు సమ్మోహితుడై అచలాత్మజ వంక చూశాడు. కాని మరుక్షణం తన చిత్తచాంచల్యానికి కారణం మేమిటా అని కలయ జూశాడు. చీకటితీగెల చాటున దాగి, ఇంద్రధనుస్సు పట్టుకుని మబ్బులలో నిలబడ్డ ఇంద్రునిలా ఉన్న మన్మధుడు కంటబడ్డాడు. అంతే ఆగ్రహంతో ఫాలనేత్రాన్ని తెరవగా విస్ఫులింగాలను వెదజల్లుతూ లేచిన అగ్నిజ్వాల వలరాజును బుగ్గిచేసి యధాస్థానానికి చేరుకుంది.

పై పద్యం ఈ సందర్భంలో చెప్పినది. శివుని పైకి ఎత్తివచ్చిన మన్మధుడు రెప్పపాటుకాలంలో కాలి బూడిదై పోయాడు — అన్న ఈ వర్ణనకి కవి ఎంచుకున్న ఛందస్సు, పదాలు మామూలుగా తక్కిన కావ్యాల్లో వలె కనబడవు. వర్ణనకి మత్తేభమో, శార్దూలమో వంటి ఛందస్సు ఎంచుకుంటే అవకాశం, సౌలభ్యం ఎక్కువగా ఉంటాయి. చిన్ని, చిన్ని పదాలని, అంతకన్నా చిన్నదైన పద్యాన్ని ఎంచుకోవటంలో ఉన్న విశేషం ఏమిటో చూద్దాం.

లోకంలో సాధారణంగా ఇలా క్షణంలో జరిగిపోయిన భయంకర సంఘటనని చూసిన వాళ్ళు మళ్ళీ మళ్ళీ దాన్ని తలుచుకోవడం వింతపడడం సహజం. ఇలాంటి సందర్భంలో "ఎంత ఘోరం", "ఎంత పని జరిగింది", "ఎంత భయంకరమో" అంటూ క్లుప్తంగా భావవ్యక్తీకరణ జరుగుతుంది. కధను చెబుతున్న కవి కూడా అదే పని చేశాడు.

ఆ శూలి మన్మధుడిని చూసి కోపించాడో, చూడడానికి ముందే కోపించాడో, శివుడు మహా భయంకరంగా చూసినప్పుడు ఆమన్మధుడు కాలేడో, చూడడానికి ముందే కాలిపోయాడో అన్నట్టుగా రెప్పపాటులో కాలి నశించి పోయాడు.

— అన్నది పై పద్యానికి అర్ధం.

ఆ నిటాలాక్షుడికి కోపం వచ్చింది. అయితే ఈ కోపం మన్మధుడిని చూశాక వచ్చిందో ...చూడక ముందే వచ్చిందో... చెప్పడానికి వీలులేదు. అలాగే ఆ పూవిలుకాడు శివుడు చూడగా కాలిపోయాడో, లేక చూడకముందే కాలిపోయాడో కూడ విడమరచి చెప్పడానికి కుదరని విధంగా త్రుటిలో జరిగిపోయింది కామదహనం.

ఇది నిజంగానే క్షణంలో జరగవలసిన పనే. శివుని ఆయుధం ముల్లోకాలని భస్మం చెయ్యగల మూడోకన్ను. అది రెప్పపాటుకంటే ఎక్కువ తెరిచి ఉంటే .... అన్నది తలుచుకోవడానికే భయం వేసే విషయం. భగవంతుడికి "అనుకోవడం లేదా సంకల్పం, చెయ్యడం లేదా కార్యం" అన్నవి రెండు కాదు ఒకటే. మధ్య వ్యవధానం అంటూ ఉండదు. అందుకే క్లుప్తంగా చెప్పడం అన్నది ఎంతో చక్కగా నప్పింది, ఒప్పింది.

ఎంచుకున్న పదాలు వాటిలో ఉన్న పొందిక అద్భుతం. "కోపించెనొ", "కాలెనొ" అన్న క్రియాపదాలు హ్రస్వాంతాలు కావడం, పర్యాయపదాలు వాడకుండా, మళ్ళీ వాటినే ప్రయోగించడం అన్నది అందమైన పొందిక. తొందరలో విషయాన్ని చెప్పేటప్పుడు దీర్ఘాలు తియ్యటానికి తీరిక ఎక్కడిది? అంతేకాదు ఘోరమైన సంఘటనకి బిత్తరపోయి,చిత్తరువులైనప్పుడు మరో మాట వెతుక్కుందుకు కుదురు ఎక్కడ ఉంటుంది?

నన్నెచోడుడు కావ్య పీఠికలో మంచి కవిత ఎలావుండాలో వివరిస్తున్న సందర్భంలో ........

**క. ముదమునఁ గవికృత కావ్యము**
**నదరున విలుకాని పట్టినమ్మును బరహృ**
**ద్భిదమై తల యూఁపును, బెఱ**
**యది కావ్యమె చెప్పఁ ?బట్ట నదియున్ శరమే**

(ఆనందానుభూతిని కలిగిస్తూ సుకవి చెప్పిన కావ్యము, భయాన్నికలిగిస్తూ విలుకాడు పట్టిన బాణము, పఠితహృదయంలోను, శత్రువుహృదయంలోను నాటుకుని శిరఃకంపన చేయించాలి. అలాకాక పోతే, ఆ చెప్పినది కావ్యమా? ఆ పట్టినది బాణమా?)

కుమారసంభవం . ప్రధమాశ్వాసం. 41

– కవి కావ్యం ఇలా ఉండాలి అని రాచబాటతో నన్నెచోడుడు తానే చెప్పుకున్న పై లక్షణానికి ఇదొక చక్కని లక్ష్యం. భావాన్ని సూటిగా పఠిత హృదయంలో నాటి, ఆనందంతో తలలూపించే పద్యం ఇది.



# సామెతలూ, మూలాలూ – సమాధానాలు

## బండారు రాజారావు గారి సమస్యలకి పోలేపల్లి సుహాసిని గారి సమాధానాలు

**ధర్మ ఏవో హతో హంతి**
**"ధర్మో రక్షతి రక్షిత:"**
**తస్మా ధర్మో న హంతవ్యో**
**మానో ధర్మో హతోవ్రధీత్**

ధర్మాన్ని మనం ధ్వంసం చేస్తే , అది మనల్ని ధ్వంసం చేస్తుంది. దానిని మనం రక్షిస్తే, అది మనల్ని రక్షిస్తుంది. అందు చేత ధర్మాన్ని నాశనం చేయ కూడదు. ఎవరికి వారే తమంత తాముగా నశించి పోవాలని కోరు కోరు కదా !

**సత్యమేవ జయతే నా2నృతం**
**సత్యేన పంథా వితతో దేవయాన:**
**యేనా క్రమం తృషయో హోయప్త కామా**
**యత్ర త త్సత్యస్య పరమం నిధానమ్**

సత్యమే జయిస్తుంది. అసత్యం కాదు. సత్యం వలన దేవతల మార్గం కనిపిస్తుంది. సత్యం వలన మహర్షులు కోరికలు లేని వారై పరమేశ్వరుని పొంద గలుగు తున్నారు. ఈశ్వరుడు సత్య స్వరూపుడు.

**అహింసా పరమో ధర్మ:**
**తథా2 హింసా పరం తప:**
**అహింసా పరమం జ్ఞానం**
**అహింసా పరమార్జనమ్**

అహింస గొప్ప ధర్మం. గొప్ప తపం. మంచి జ్ఞానం. గొప్ప సాధన

**ధనమార్జాయ కాకుత్స్థ !**
**ధన మూల మిదం జగత్**
**అంతరం నాభి జానామి**
**నిర్ధనస్య మృతస్య చ**

ఓ రామా ! ధనాన్ని సంపాదించాలి. ఎందు కంటే ధనంతో తోనే లోకమంతా ఉంది. ఈ విషయం లోని ఆంతర్యం గమనించాలి. ధనం లేని వాడు మృతునితో సమానం.

**అపి స్వర్ణ మయీ లంకా**
**న మే రోచతి లక్ష్మణ !**
**జననీ జన్మ భూమిశ్చ**
**స్వర్గాదపి గరీయసి**

సోదరా, లక్ష్మణా ! ఈ లంక బంగరు మయ మయిన దైనప్పటికీ నాకు నచ్చదు. ఇక్కడ ఉండ లేను. ఎందుకంటే, తల్లి, పుట్టిన ఊరు స్వర్గం కంటె గొప్పవి కదా !

**కృషితో నాస్తి దుర్భిక్షమ్**
**జపతో నాస్తి పాతకమ్**
**మౌనేన కలహం నాస్తి**
**నాస్తి జాగరతో భయం**

చక్కగా వ్యవసాయం చేస్తే కరవు అనేది ఉండదు. జపతపాలు చేస్తే పాపం పోతుంది. మౌనంగా ఉంటే ఎవరితోనూ విరోధమే ఉండదు. జాగురూకతతో ఉంటే దేనికీ భయపడే పని లేదు.

**గజానాం మంద బుద్ధిశ్చ**
**సర్పాణా మతి నిద్రతా**
**బ్రాహ్మణానా మనేకత్వం**
**త్రిభిర్లోకోపకారకమ్**

ఏనుగుల మంద బుద్ధి తనం, పాముల అతి నిద్రా గుణం, బ్రాహ్మణులలో ఉండే అనైక్యత ... వీటి వల్లన లోకోపకారం జరుగుతోంది కదా !

**రాజ్ఞి ధర్మిణి ధర్మిష్ఠా**
**పాపే పాప పరా: సదా**
**రాజాను మను వర్తంతే**
**యథా రాజా తథా ప్రజా !**

రాజు ధర్మ పరుడయితే రాజ్యం ధర్మ పథంలో నడుస్తుంది. పాప వర్తనుడయితే రాజ్యం పాప పంకిల మవుతుంది. ఎప్పుడూ ధర్మా ధర్మాలు రాజుని అనుసరించి నడుస్తాయి. రాజు ఎలా ఉంటే, ప్రజలూ అలాగే నడచు కుంటారు.

**పుస్తకం వనితా విత్తం**

**పర హస్తం గతం గత:**

**అధవా పునరా యాతి**

**జీర్ణం భ్రష్టా చ ఖండశ:**

పుస్తకం, స్త్రీ , ధనం ఇవి మన వద్ద ఉన్నంత సేపే. ఇతరులు చేతిలో పడితే మరి వాటి పని అంతే. తిరిగి వస్తాయను కో వద్దు. ఒక వేళ వచ్చినా. సర్వనాశనమయి పోయిన స్థితిలో మనకి తిరిగి దక్కుతాయి సుమీ. (స్త్రీని జాగ్రత్తగా చూసుకోవాలి అనే భావం ఇక్కడ గ్రహించాలి)

**శత నిష్కో ధనాఢ్యశ్చ**

**శత గ్రామేణ భూపతి:**

**శతాశ్వ: క్షత్రియో రాజా**

**శత శ్లోకేన పండిత:**

వంద నిష్కలు (ధన విశేషం) ఉన్న వాడే ధనవంతుడు అనిపించు కుంటాడు. వంద గ్రామాలకు అధిపతి అయిన వాడే భూపతి అవుతాడు. వంద గుఱ్ఱాలు కల వాడే రాజు అనిపించు కుంటాడు. వంద శ్లోకాలు వచ్చిన వాడే పండితుడు.

**విద్వత్త్వం చ నృపత్వం చ**

**నైవ తుల్యం కదాచన**

**స్వ దేశే పూజ్యతే రాజా**

**విద్వాన్ సర్వత్ర పూజ్యతే**

పండితుడికీ, రాజుకీ పోలికే లేదు! ఎందు కంటే, రాజు తన దేశంలో మాత్రమే పూజింప బడతాడు. కాని, పండితుడు లోకమంతా గౌరవించ బడుతాడు.

**శతం విహాయ భోక్తవ్యం**

**సహస్రం స్నాన మాచ రేత్**

**లక్షం విహాయ దాతవ్యం**

**కోటిం త్యక్త్వా హరిం భజేత్**

వంద మందిని విడిచి పెట్టి అయినా భుజించాలి. వేయి మందిని విడిచి పెట్టయినా స్నానం చేయాలి. లక్ష మంది నీ వెంట రాక పోయినా దానం చేయాలి. కోటి మందిని విడిచి పెట్టయినా శ్రీహరిని సేవించు కోవాలి.

**అతి దానాత్ హత: కర్ణ:**

**అతి లోభాత్ సుయోధన:**

**అతి కామాత్ దశగ్రీవో**

**అతి సర్వత్ర వర్జయేత్**

విచ్చల విడిగా దానం చేయడం వలన కర్ణుడు చెడాడు. మిక్కిలి స్వార్ధ గుణం చేత దుర్యోధనుడు చెడాడు. అతి కామం చేత రావణుడు నాశనమయ్యాడు. కనుక అంతటా అతిని విడిచి పెట్టాలి.ఎప్పుడూఅతి పనికి రాదు. ఓవరాక్షను వికటిస్తుంది.

**సత్యాను సారిణీ లక్ష్మీ**

**కీర్తి: త్యాగాను సారిణీ**

**అభ్యాసాను సారిణీ విద్యా**

**బుద్ధి: కర్మాను సారిణీ.**

లక్ష్మీ దేవి ఎప్పుడూ సత్యాన్ని అనుస రించే ఉంటుంది. ఎక్కడ సత్యం ఉంటుందో అక్కడ సంపద ఉంటుంది. అలాగే, కీర్తి త్యాగాన్ని అనుసరించి ఉంటుంది. త్యాగ గుణం లేనిదే కీర్తి ప్రతిష్ఠలు రమ్మంటే రావు. అభ్యాసం లేనిదే విద్య అలవడదు. నిత్యం చదవనిదే చదువు ఎలా వస్తుంది? అభ్యాసం కూసు విద్య కదా. ఇక, బుద్ధి కర్మను అనుసరించి ఉంటుంది. చెడి పోయే రాత మనకి ఉంటే మన బుద్ధి చెడు త్రోవలోను, బాగు పడే రాత ఉంటే మన బుద్ధి మంచి దారిలోను ప్రవర్తిస్తుంది. బుద్ధి మన కర్మలను అనుసరించి ఉంటుంది సుమా !

**న నిర్మితో వై నచ దృష్ట పూర్వో**

**న శ్రూయతే హేమ మయం కురంగ:**

**తథా2పి తృష్ణా రఘు నందనస్య**

**వినాశ కాలే విపరీత బుద్ధి:**

బంగారు లేడి ఉన్నదని ఎన్నడయినా విన్నామా ? ఎప్పుడయినా ఎక్కడయినా అయినప్పటికీ రాముడు తన చెలి కోరిందని ముందు వెనుకలు యోచించ కుండా బంగారు లేడిని తెస్తానని వెళ్ళాడు. వినాశ కాలం దాపురించిన నాడు ఇలాంటి విపరీత బుద్ధులే పుడుతూ ఉంటాయి. చెడ్డ కాలం వచ్చి నప్పుడు తర్కం పని చెయ్యదు. బుద్ధి మందగిస్తుంది.

**ఋణ కర్తా పితా శత్రు:**

**మాతా చ వ్యభిచారిణీ**

**భార్యా రూపవతీ శత్రు:**

**పుత్ర: శత్రురపండిత**

అప్పు చేసి, మనకి ఆస్తి కాకుండా అప్పు మిగిల్చే తండ్రి మనకి శత్రువుతో సమానం. వ్యభిచరించే తల్లి శత్రువు. రూపవతి అయిన భార్య శత్రువు. పండితుడు కాని కుమారుడు శత్రువు.

**ఆత్మ బుద్ధి: సుఖం చైవ**

**గురు బుద్ధిర్విశేషత:**

**పర బుద్ధి ర్వినాశాయ**

**స్త్రీ బుద్ధి: ప్రళయాంతక:**

మనకి తోచినది చేయడం అన్నిటి కన్నా మేలు. పెద్దల సలహా ప్రకారం నడచు కోవడం ఇంకా మంచిది. కాని పరుల ఆలోచనల మేరకు నడచు కోవడం నాశనం కొని తెచ్చు కోవడమే. ఇక, ఆడువారి ఆలోచనల బట్టి నడుచు కుంటే ప్రళయమే సుమా!

**అసమర్థస్య సాధూనాం**

**నిర్ధనస్య జితేంద్రియ:**

**వార్ధక్యే దేవతా భక్తి:**

**వృద్ధ నారీ పతివ్రతా**

అసమర్థుని మంచితనం, ధనం లేని పేద వాని ఇంద్రియ నిగ్రహం, ముసలి తనంలో దైవ భక్తి, వయసు ఉడిగిన ఆడుదాని పాతి వ్రత్యం ఒక్కలాంటివే.

**ముఖం పద్మ దళాకారం**

**వచ శ్చందన శీతలం**

**హృదయం కర్తరీ తుల్యం**

**అతి వినయం ధూర్త లక్షణమ్**

ముఖమేమో, పద్మం లాగా ఉంటుంది. మాటలేమో చందనం వలె చల్లగా ఉంటాయి. కాని, దుర్జనుని మనసు మాత్రం కత్తెర పిట్టలాంటిది. అతి వినయం చూపడం చెడ్డ వాడి లక్షణం సుమా.

**సిద్ధ మన్నం ఫలం పక్వం**

**నారీ ప్రథమ యౌవ్వనం**

**కాలక్షేపం నకర్తవ్యం**

**ఆలస్యం అమృతం విషమ్**

వండిన అన్నాన్ని భుజించడానికీ, పండిన పండును కొరుక్కు తినడానికీ, యౌవ్వన వతి పొందును స్వీకరించడానికీ ఆలస్యం చేయ రాదు సుమా ! ఆలస్యం చేస్తే అమృతం కూడా విషమై పోతుంది. అన్నం చల్లారి పోవడం, పండు కుళ్ళి పోవడం, యౌవ్వనం తరగి పోవడం జరుగుతాయి. ఆలస్యం చేయడం వల్ల అమృతం కూడా విషతుల్యమవుతుంది.

**విశ్వా మాత్రా హి పశుషు**

**కర్ద మేషు జలేషుచ**

**అంధే తమసి వార్ధక్యే**

**దండం దశ గుణం భవేత్**

పక్షులు, కుక్కలు, శత్రువులు, పాములు, పశువులు వీటిని అదుపు చేయడానికి బురదలో, నీటిలో, చీకటిలో, గ్రుడ్డితనంలో , ముసలి తనంలో సాయంగా ఉండేది చేతి కఱ్ఱ. అందు వల్ల దండానికి (కఱ్ఱకి) దశగుణాలు ఉన్నాయి సుమీ.

# సంతోషం కావాలి

## ఎనుగంటి వేణుగోపాల్, జగిత్యాల

"సంతోషం కావాలి..."

ప్రధాన దినపత్రికల్లో ప్రముఖంగా వచ్చిన ఈ వార్త సంచలనం రేకెత్తించింది.

"నాకు సంతోషం కలిగించిన వారికి తగిన పారితోషికం ఇవ్వబడును..." ఇలా పూర్తి కాబడిన ఆ వార్త కింద ఓ ఫోన్ నెంబర్ వెనువెంటే ప్రఖ్యాత పారిశ్రామిక వేత్త అరుణ్ విహారి అని ఉంది. ప్రజల్లో ఇది ఒక చర్చనీయాంశం అయిపోయింది.

ఈ న్యూసే వింతగా ఉందంటే.... దాని కింద ఇవ్వబడిన మరొక అంశం జనాల్ని పిచ్చెక్కించింది....

పువ్వు గుర్తు తగిలించేసి, దాంతోపాటు.... ఐదు కోట్ల పారితోషికం అందించ బడుతుంది అని ఉంది.

అయితే విశేషమేంటంటే ఈ ప్రకటన మొదటిది కాదు....రెండవసారి వేయబడింది......

★★★★★★

అరుణ్ కి హాసిని పదే పదే గుర్తుకు వస్తోంది...

హాసిని అంటే______ లేత చిరునగవు, లే లేత దరహాసం, నిలువెత్తు నవ్వుల తోరణం.

ఆమె సమక్షం అరుణ్ కి ఎందుకోపచ్చని పూదోటలో విహరిస్తున్నట్టు అనిపించేది. ఆమె అధరాలు రాల్చే పలుకులు పూల పుప్పొడి మకరందాన్ని అద్దుకున్నట్టు ఉండేవి. ఆమె చిరునవ్వు మనసు వాకిట్లో వెన్నెల హరివిల్లు విరబూసినట్టు ఉండేది.

ఆమె పరిచయం అడగకుండానే దేవుడు ఈ జన్మకు ప్రేమగా అందించిన ఒక వరమై స్మృతిలో నిలిచిపోయింది......

నిజానికి హాసిని అంటేనే______ ఒక ఆనందపు తునక... సంతోషపు రేణువు... సంబరాల జాతర ...

★★★★★

ప్రకటన వెలువడ్డాక అరుణ్ పిఏ చేసిన ఎంపికలో ముగ్గురు ఎన్నికయ్యారు.

ఫస్ట్ ప్లేస్ లో నిలిచిన రాఘవని పిలిపించి అరుణ్ విహారి తో సమావేశం ఏర్పాటు చేయించాడు పి ఏ.

"అంతే సార్! మనిషి జీవితం అంటేనే కొరకరాని కొయ్య. విధిలీల కాకపోతే అన్ని వేల కోట్లకి వారసులై ఉండి మీరు సుఖసంతోషాలకి నోచుకోకపోవడం దురదృష్టం కాకపోతే మరి ఏంటి సార్?

పేదవాడు ఉన్న దాంట్లో ఆనందంతో గడిపేస్తాడు కలోగంజో తాగి...చిక్కొచ్చిపడేది ఎక్కడంటే డబ్బున్న వారి దగ్గరి కంటిమీద కునుకు ఉండదు. పెదవి కింద ఆనందం ఉండదు". సాగిపోతోంది అతడి వాక్ప్రవాహం.

అతడి మాటలకి అరుణ్ మొదట ఇరిటేట్ అయ్యాడు. కానీ తనే ప్రకటన ఇచ్చి, తనే పిలిపించి అతడిని అవమానించడం భావ్యం కాదని ఓపిగ్గా భరించాడు.

అతడు ఊపిరి కోసం ఆగిన మరుక్షణం____

"నా ప్రకటన చూడగానే శ్రమకోర్చి నా కోసం ఇంత దూరం వచ్చి మీ విలువైన సమయాన్ని కేటాయించి నందుకు, అలాగే అమూల్యమైన అభిప్రాయాలని వెలిబుచ్చినందుకు కృతజ్ఞతలండీ! మీరేమీ అనుకోకపోతే మీ సేవలు ఇంతవరకు చాలు." అంటూ చెక్కు తీసి అతడికి ఓ పదివేలు రాసి ఇచ్చాడు.

అంత దానికే ఆ వ్యక్తి పరమానందభరితుడై "థాంక్యూ సర్! థాంక్యూ సర్!" వంగి వంగి దండాలు పెడుతూ నిష్క్రమించాడు.

★★★★★★

ఇక రెండవ వ్యక్తి "బాస్...నా పేరు శంకర్.." దవడ కేదో వేసుకొని నములుతూ పరిచయం చేసుకున్నాడు ఆ గదిలోకి వస్తూనే.

"నేను టెన్త్ క్లాస్ ఫెయిల్ బాస్... కానీ లైఫ్ ని పాస్ మార్పులతో నెట్టుకొస్తున్న. దుర్గమ్మ మీద ఒట్టు! మస్తు హ్యాపీగా ఉన్న బాస్....."

తన వయసే ఉంటుంది అతనికి ఓ 30 వరకు. అతడి మాట వాలకం గమనిస్తే చాలా చలాకీగా ఉన్నాడు.

"బాస్.. అదేపనిగా కుర్చీలో కూర్చుని ఏసీల్లో విలాసంగా తిరుగుతే...టిప్ టాప్ గా ఉంటుంది కానీ, లైఫ్ లో మజా ఏం ఉంటుంది? దుర్గమ్మ మీద ఒట్టు! మీరు బయటకు రావాలి బాస్...ముందు ఈ సామ్రాజ్యం నుండి బయటపడాలి బాస్...మిగతాది నేను చూసుకుంటా......"

"డన్!"అంగీకరించాడు అరుణ్.

"ఈ రోజంతా నా వెంట ఉండాలి బాస్.. ఆ దుర్గమ్మ మీద ఒట్టు! నేను ఏం చేసినా... చెప్పినా అడ్డుపడకూడదు. ఈరోజు గడిచాకే మళ్లీ తిరిగి మనం ఈ ఆఫీసులో కలుసుకునేది."

సాధారణ వ్యక్తి లా జీన్స్ పాయింట్ టి షర్ట్ వేసి, బైక్ ని శంకర్ కి అప్పగించి వెనకాల కూర్చున్నాడు అరుణ్ విహారి.

"ఈ ఒక్కరోజు నాతో పాటే బాస్..." అంటూ బైక్ ని ముందుకు ఉరికించాడు శంకర్.

స్టార్ రెస్టారెంట్ కి తీసుకెళ్లాడు.

"మందు, ఓకే కదా బాస్....."అడిగాడు చనువుగా.

సరేనని తల ఊపాడు అరుణ్. మూడు రౌండ్లు అయ్యాక ఆపేసాడు శంకర్... మందు తాగినా మత్తు ఎక్కని విధంగా. సిగరెట్ జేబులోంచి తీసి ఆఫర్ చేశాడు శంకర్. తిరస్కరించాడు అరుణ్.

శంకర్ గబగబా సిగరెట్ ఒకటి ముట్టించు కొని ఏకబిగిన ఒకటి రెండు దమ్ములు లాగి అవతలపడేసి"పద బాసు...." అంటూ ఓ పార్కుకు తీసుకు వెళ్ళాడు.

ఆ ప్రాంతం అణువణువు తిప్పా డు. అక్కడి ప్రేమ పక్షుల కబుర్లన్నీ వొలిచినట్టు మిమిక్రీ చేస్తూ చెప్పాడు.

అలా శంకర్ తో కలిసి అరుణ్ చాలాసేపు నవ్వాడు తుళ్ళాడు కేరింతలు కొట్టాడు.

రాత్రి డిన్నర్ కి నాటుకోడి తయారు చేయించాడు శంకర్. అలాగే మళ్లీ నాటుసారా కాస్తంత రుచి చూపించాడు. ఊరంతా బైక్ మీద బలాదూర్ తిప్పాడు. అలసి పోయే దాకా చేపలు డాన్స్ చేయించి మరి ఇంట్లో దింపి వెళ్ళాడు.

మరునాడు ___

"దుర్గమ్మ మీద ఒట్టు బాస్.. ఇదీ నా లైఫ్! రోజంతా కూలి కి వెళ్తాను. లారీల నుంచి బస్తాలు దింపుతాను. చేతిలో డబ్బులు పడగానే ఇలా ఆరోజు ఏదో రకంగా ఎంజాయ్ చేస్తాను."చాలా ఉత్సాహంగా చెప్పు కువచ్చాడు శంకర్.

"వెరీ నైస్ శంకర్! నీ రాకతో నిజంగా కాస్తంత చలనం వచ్చింది నా జీవితంలో... కానీ నువ్వు రుచి చూపించింది ఎంజాయ్మెంట్నని.... నువ్వు నాకు అందించాలని తాపత్రయ పడింది సుఖాన్ని. సంతోషాన్ని కాదు. ఇది కాదు నేను ఆశించింది. ట్రూ లీ. హ్యాపీ నెస్ ని! ఆనందాన్ని! సంతోషాన్ని! నాకు తెలిసి నా జీవితం నుంచి నేను నేర్చుకుంది రెండు విషయాలు శంకర్...ఏ మనిషైనా డబ్బుతో కొనలేనివి, కొలవలేనివి రెండే రెండు. ఒకటి సమయాన్ని, రెండు సంతోషాన్ని. సమయాన్ని నేను సద్వినియోగపరుచుకోగలను. అది తల్లిదండ్రుల నుంచి అనువంశికంగా వచ్చింది. బిజినెస్ ద్వారా ఇంతగా ఎదిగాను ఇక రెండవ దానికోసమే అర్రులు చాస్తున్నాను.

సంతోషం లేక ఏదో వెలితి తో ఇలా యాంత్రికంగా గడిపేస్తున్నాను...." అతని ముందు మనసు విప్పి మాట్లాడాడు అరుణ్.

సంతోషం అనేది ఎలా ఉంటుందంటే.....

జాతరలో తప్పిపోయిన చిన్న పిల్లవాడు ఏడ్చి ఏడ్చి సొమ్మసిల్లి న సమయంలో అమ్మ కంటపడి ఆప్యాయంగా గుండెలకి హత్తుకున్నప్పుడు.... వాడి జీవిత కాల మంతా వెన్నంటి ఉంటుంది ఆ ఆనందం. అది కావాలి. అలాంటి సంతోషాన్ని నేను కోరుకుంటున్నా!"

ఒక 50వేల చెక్ అతని ముందు ఉంచాడు అరుణ్.

"దుర్గమ్మ మీద ఒట్టు!నాకు ఈ పైసలు ఎందుకు బాస్... నీకు నేను సంతోషం అందించలేనప్పుడు?" చాలా నిజాయితీ కనబరుస్తూ లేచాడు శంకర్.

అరుణ్ అతడి మంచితనానికి విస్మయ పడుతూ, అతనికి సరిపడా ఒక జాబ్ ని ఇచ్చాడు తన ఆఫీసులో.

★★★★★★

"హాసిని... ఎమ్మే సైకాలజీ!"తనని తాను పరిచయం చేసుకుంది. రెప్పవాల్చనీయని హాసినిని చూస్తూ చూపు మరల్చుకోలేదు అరుణ్. ఏదో ఆకర్షణ ఉంది ఈ అమ్మాయిలో అనుకున్నాడు.

"మీరు సంతోషంగా ఉండడం కోసం 5 కోట్లు వెచ్చించడానికి రెడీగా ఉన్నారు. అంటే.. ఒకటి డబ్బుకి అంతగా ప్రాముఖ్యత ఇవ్వని సంపాదనలో ఉండి ఉంటారు. రెండు డబ్బు కుప్పలు తెప్పలుగా వచ్చి పడుతున్నా చిన్నపాటి సంతోషానికి నోచుకోని వారై ఉంటారు."

అదిరిపడ్డాడు అరుణ్. అచ్చం గా తనలాగే తన మాటల ధోరణి కిదగ్గర గానే..ఆ అమ్మాయి మాట్లాడుతుంటే ముచ్చటేసింది.

"నేనీ ప్రకటన పరంగా విజేతను అవుతానో లేదో తెలీదు... మీకు సంతోషాన్ని కలిగిస్తానో అంతకన్నా తెలీదు... కానీ ఆ డబ్బులు ఎలాగూ ఖర్చు చేయడానికిమీరు సిద్ధపడ్డారు కనుక.... ఈఫ్ యు డోంట్ మైండ్! ఇప్పుడే అంటే ముందుగానే అందులో నుంచి కొంత డబ్బు ఖర్చు చేయడానికి మీకు ఇబ్బంది ఏమీ లేదు కదా ?"

మైకం లో ఉంటూ మంత్రం వేసినట్టు అడ్డంగా తల ఊపేడు అరుణ్.

"ఒక్క రోజు ఒకే ఒక్క రోజు నా వెంట రావడానికి

సమయం వెచ్చించండి. ఎందుకని, ఎక్కడికని మాత్రం అడగకండి. ఈ జీవితానికి సరిపడా సంతోషాన్ని నేను మీకు అందిస్తాను." ధీమాగా చెప్పింది హాసిని.

అందుకు రంగం సిద్ధం అయ్యింది.

★★★★★

మరుసటి రోజు ___

అరుణ్ నీ అనాధ శరణాలయానికి తీసుకు పోయింది హాసిని. అక్కడి చిన్నారులందరికీ పళ్ళు స్వీట్స్ ఆట వస్తువులు అరుణ్ చేత పంచింది.

"అంకుల్ అంకుల్" అంటూ ఆ చిన్నారులు ఎగిరి గంతులు వేస్తూ, అరుణ్ ని ఆప్యాయంగా చుట్టుముట్టి ముక్తకంఠంతో"థాంక్స్ అంకుల్.. మాకు ఇంతవరకు ఇలాంటి విలువైన ఆటవస్తువులు ఎవరు కొనివ్వలేదు..." అంటూ ఎగిరి గంతులు వేస్తూ అరుణ్ ని ఆప్యాయంగా చుట్టు ముట్టి ఆనందాన్ని వెదజల్లుతుంటే అరుణ్ గుండె ఒక్కసారిగా పాలమారింది.

మలినం లేని ఆ చిన్నారుల ఆనందం అతనిలో సంతోషాన్ని నింపింది. అక్కడ నుండి అరుణ్ ని వృద్ధాశ్రమం వైపు నడిపించింది.... వాళ్ల కోసం కొత్త దుస్తులు స్వెటర్లు తినుబండారాలు అరుణ్ చేత ఇప్పించింది...

"కొడుకుగా వచ్చావు నూరేళ్ళ ఆయుష్షు పోసుకొని ఆనందంగా ఉండు బిడ్డ...." అంటూ దీవెనలు అందించారు ఆ వృద్ధులంతా సంబరపడుతూ.

అరుణ్ కళ్లల్లో నీళ్లు సుడులు తిరిగాయి...అవి ఆనందభాష్పాల సంకేతాలై నిలుస్తున్నాయి...

చీకటి పడే వేళకి స్లమ్ ఏరియాలోకి వెళ్లారు. ఓ వంద ఆహారపు పొట్లాలు ప్యాక్ చేయించిన హాసిని వాటిని అక్కడి వాళ్ళందరికీ అరుణ్ చేత చేరవేసింది.

ఒక దేవుడిని కొలిచినట్టు మనసారా రెండు చేతులెత్తి వాళ్లంతా దండాలు పెడుతూ"సల్లంగా ఉండాలి తండ్రి..."అంటూ మొక్కుతుంటే అరుణ్ గుండెలో తడి సంతోషపు కెరటంలా కన్నుల్లో నుంచి జారి పడింది.

"ఒకరి నుంచి ఆశించడంలో స్వార్థం దాగి ఉంటుంది. కానీ ఇవ్వడంలో ఆనందం వెల్లివిరుస్తుంది. లేని వారిని ఆదుకోవడానికి చేసే సహాయం లోసంతోషం పెల్లుబుకుతుంది..."ఆమె చెబుతుంటే అరుణ్ శ్వాస తేలికవుతోంది. ఒళ్లంతా తెలియని పులకరింత. అది ఆనందానికి చిరు సంకేతం. ఉప్పొంగి పోతున్న సంతోషంలో తబ్బిబ్బైపోతున్నాడు అరుణ్.

నిజంగా ఇవి అతడి జీవితంలో వెలకట్టలేని ఆనందకర క్షణాలు.... ఎన్ని కోట్లు పోసిన కొనుక్కోలేని సంతోషపు ఘడియలు ...... అతడికో సరికొత్త జీవన పార్శ్వాన్ని చూపాక తిరుగుముఖం పట్టింది హాసిని.

★★★★★★

హాసిని రాకతో అరుణ్ జీవితాన్ని ఏదో తెలియని ఉత్సాహం ఆవరించింది. సరికొత్త అరుణ్ అవతరించినట్టు అణువణువు ఉత్తేజం తో ఉరకలు వేస్తోంది.

మర్నాడు హాసిని కోసం ఎదురు చూశాడు రాలేదు ఉండబట్టలేక ఫోన్ చేశాడు ఫోన్ స్విచాఫ్ చేసి ఉంది కంగారు పడ్డాడు సాయంత్రం వరకు టెన్షన్ తో గడిపాడు హాసిని జాడలేదు అడ్రస్ వగైరాలు అడిగినందుకు తొలిసారి తనమీద తనకే కోపం వచ్చింది ఏమి చేయలేని పరిస్థితి

హఠాత్తుగా ఏదో గుర్తుకు వచ్చిన వాడిలా హాసిని క్రితం రోజు తనని వెంట తిప్పుకున్న అనాధ శరణాలయం ను...వృద్ధాశ్రమం ను చుట్టి వచ్చాడు. స్లమ్ ఏరియా అంతా కలియ తిరిగాడు.

హాసిని కోరినట్టుగా వాళ్లందరికీ ఇవ్వాల్సినవి మళ్లీ తీసుకెళ్లి అందించాడు. హాసిని జాడ దొరకలేదు కానీ...ఆ అభాగ్యులందరి కళ్ళల్లో హాసిని ని చూసుకుంటూ ఆ కాసేపు సంతోషంగా ఫీల్ అయ్యాడు.

ఎప్పటికైనా అక్కడే ఆమె కలవక పోతుందా అని ఆశతో ప్రతిరోజు దీన్ని ఒక దినచర్యగా మలుచుకున్నాడు.

తిరిగి మరో ఆశతో ఇంతకుముందు లాగే రెండోసారి మళ్లీ పేపర్లో ప్రకటన ఇచ్చాడు.

"సంతోషం కావాలి..."అని.

ఈ ప్రకటన చూసైనా హాసిని తిరిగి వస్తుందేమోనని....

అలా అలా మెల్లమెల్లగా రెండు సంవత్సరాలు గడిచిపోయాయి.

ఆమె రాలేదు. అతడు వెతకడం మానలేదు.... గంపెడు ఆశతో ఎదురు చూస్తున్నాడు...

కానీ, హాసిని ఇక రాదని.....

అరుణ్ ని కలిసిన ఆ రోజు హాసిని తిరిగి వెళుతున్నప్పుడు ఆక్సిడెంట్ లో..... ఈ లోకం నుండి కనుమరుగయ్యింది అన్న వాస్తవం అతడికి తెలిసే అవకాశమే లేదు....

హాసిని అందించిన మార్గం అనుసరిస్తూ... అరుణ్ ఇప్పటికీ లేనివారికి ఇవ్వడంలో కలిగే ఆనందాన్ని సంతృప్తిని సంతోషాన్ని పొందగలుగుతున్నాడు. ★★

# అదేం చిత్రమో

నామని సుజనాదేవి

గిరుక పంటేను గిరగిరా తిప్పుడు తెల్సిన మాకు
గిట్టుబాటు ధరను గిర్రున తిప్పుడు తెలుస్తలేదాయే

రాట్నం వడుకుడు తెల్సిన మాకు
రాజకీయ నాయకుల బడ్జెట్ వడ్డింపులు తెలుస్తలేదాయే

ఏ పోగు పోయినా దొరకబట్టుడు తెల్సిన మాకు
నాయకుల నాడి దొరకబట్టుడు తెలుస్తలేదాయే

మాయమైన పోగు మల్ల దెచ్చి మాయ జేసే మాకు
మా నాయకులకు మంత్రమేసే మాయ తెలుస్తలేదాయే

దారపు పోగులు కలపడంలో చేయి తిరిగిన మాకు
దరిజేరే దారుల్ని కలపడం తెలుస్తలేదాయే

కల్తీ పోగు కనిపెట్టి కత్తిరించుడు తెల్సిన మాకు
కల్తీ సరుకు కనిపెట్టి ఖతం జేసుడు తెల్వదాయే

సరి సక్కంగ జూసుకుని పడుగు పోసుడు తెల్సిన మాకు
దళారుల దందా సక్కంగ జేసుడు తెలుస్త లేదాయే

తీరొక్క పూల బతుకమ్మలాగా బట్ట తయారు
జేసుడే దెల్సుగాని
బట్టను బజార్ల లాభానికి బేరం పెట్టుడు తెల్వదాయే

గంజి వేసి అచ్చు అతకడంలో ఆరితేరిన మాకు
ఆర్థిక వెతలకు ముక్కలైన బంధాలను
అతకడం తెలుస్తలేదాయే

సరి పోసి సరి ప్యాక లలో మునిగితేలే మాకు
సరి పోని  సంపాదనతో సంసార సాగరాన్ని
ఈదుడు తెల్వకపాయే

ఊసేలకు కండేలు సుట్టుడులో నేర్పరులమైన మాకు
మా వెతలతో మంత్రుల మనస్సులు సుట్టుడు
తెలుస్తలేదాయే

పంటే వేసి నూలు వడికి కండే జుట్టి రాట్నం తిప్పి
సరి జేసి పడుగు పోసి నాడేకు కండె బెట్టి
అచ్చు అతికి మగ్గం నేసి వనేసి దోనుగకు చుట్టి
ముళ్ళేసి మడతబెట్టుడులో ఆరితేరిన మాకు
అందరొక్కటై పోరాటం జేసుడు తెలుస్తలేదాయే

నూలు చిట్టేల చిక్కులు చిటికెల తీసుడు తెల్సిన మాకు
చిందర వందరైన మా బతుకుల చిక్కు తీసుడు
తెల్వక పాయే

# Red Carpet Inn & Suites, Hazleton, P.A.

1221 North Church Street, Hazleton, PA, 18202

Visit our very nice hotel, value for your money, located in Hazleton, PA
Every room comes with a TV, Fridge, microwave and ample parking.
Free High speed internet, Fitness center and continental breakfast.
Meeting and Banquet rooms available. Bar and Restaurant located onsite.
Very close to the routes 80 and 81. Very close to White water rafting,
Jim Thorpe, Jack Frost and Big boulder skiing
and close to Valmont and Humboldt industrial Parks.

**Tel: 570-455-2061**




# ఔన్నత్యం

## ఆకెళ్ళ వెంకట సుబ్బలక్ష్మి

రాధిక తన బట్టల్లో కలిసిన అత్తగారి చీర ఆమె కివ్వటానికి వచ్చి, ఆ గదిలో జరుగుతున్నది చూసి నిర్ఘాంత పోయింది. రాధిక ఒక్కగానొక్క ముద్దుల కొడుకు పదేళ్ళ రాజు ఆగదిలో ఉన్నాడు. అత్తగారి పెట్టె తెరిచి ఉంది. ఆమె డబ్బులు పెట్టుకునే చిక్కం వాడి చేతిలో వుంది. అందులోంచి కొన్ని డబ్బులు తీసి హడావిడిగా జేబులోకి తోసేస్తున్నాడు.

రాధికకి కళ్ళు తిరుగుతున్నట్లు అయ్యింది. చాల కాలానికి కూతురు తరువాత కొడుకు పుట్టటం తోటి తను ఏంతో గారాబముగా, ప్రేమగా పెంచుకుంటున్న కొడుకు. వాడు ఆడింది ఆట, పాడింది పాట ఇంట్లో. మరి వాడికి ఏమి లోటు ఇల్లాంటి పని చేయటానికి? అసలు ఇది ఎలా సంభవం? జీన్సా? లేకపోతే ఏంతో క్రమశిక్షణగా పెంచుతున్నాను అనుకుంటున్న తన పెంపక లోపమా? లేక తన పాప ఫలితమా?

రాధిక కళ్ళ ముందర గతం కదలాడింది.

రాధిక అత్తగారు శాంతమ్మ. పేరుకు తగినట్లే ఉంటుంది. చిన్నతనంలోనే భర్త పోవటం తోటి చదువులేక, భర్తకు చిన్న, ప్రైవేటు ఉద్యోగం కావటం తోటి నిల్వలు లేక, వంటలు చేసి, ముగ్గురు పిల్లలని బొటా బొటి సంపాదన తోటి పెంచి పెద్ద చేసింది.

రామం తల్లి కష్టాలు చూడ లేక ఇంటర్ తోనే, వచ్చిన చిన్న ఉద్యోగములో చేరాడు. కాని ఫరవాలేదనిపించే, సుమారైన జీతం కావటం రాధికతో పెళ్లి కూడా జరిగింది ఎందుకంటే రాధిక తండ్రి మధ్య తరగతి వాడు. ముగ్గురు అమ్మాయిలు. ఈ సంబంధానికే మురిసిపోయాడు కాని రాధిక సరిపెట్టుకోలేక పోయింది. అంతవరకు మధ్య తరగతిలో ఉండటంవల్ల పెళ్లి మీద చాలా ఆశలు పెట్టుకుంది. అవి తీరకపోగా ఎన్నో బాధ్యతలు. ఆడపడుచు పెళ్లి, మరిది చదువు, అత్తగారి బాధ్యత, పుట్టబోయే తన పిల్లల బాధ్యతలు. ఇవన్నీ ఎప్పుడు తీరేను? తన కోరికలు ఎప్పుడు తీరేను? అందులోనూ భర్తకు తల్లంటే విపరీతమైన జాలి, ప్రేమ. వంట పని మానిపించేసాడు ఉద్యోగం రాగానే. అలాగే తోబుట్టువుల మీద కూడా. ఉమ్మడి కుటుంబం తప్పదు. తమ ఇద్దరయితే భర్త సంపాదన ఫరవాలేదు కొన్ని కోరికలైనా తీరతాయి. కాని ఏమి చెయ్యలేదుగా! అసంతృప్తి తోనే బ్రతకాలి.

అయితే రాధిక కోరుకున్న అవకాశం తోసుకోచ్చింది. ఒకనాడు మరిది భర్త జేబులోంచి డబ్బులు కొట్టేయ్యటం చూసింది. అత్తగారూ చూసింది కానీ, పెద్దకొడుకు రామానికి చెప్పద్దని అతడు ఇలాంటివి ఏ మాత్రం సహించడని బ్రతిమాలాడింది।

కానీ రాధిక వినలేదు. ఇంత మంచి అవకాశం ఆమె ఎలా వదులుకుంటుంది? అందుకే మరిది చేసిన తప్పుకు చిలవలు పలవలు కలిపి ఇల్లాంటి వాడు ఇంట్లో ఉంటే తమ పుట్టబోయే పిల్లలు కూడా చెడిపోతారని, దూరంగా పెట్టి కావాలంటే డబ్బు సర్దుబాటు చేద్దామని చెప్పింది.

అవినీతి, తప్పుడు పనులు ఏమాత్రం సహించని రామం ఉగ్ర నరసింహుడే అయ్యాడు. వేరు పెట్టాడు వాళ్ళని. డబ్బు ఇవ్వబోయాడు కాని సిగ్గుతోను, అతని సంపాదన రెండు కుటుంబాలని పోషించ లేదని పనికి దిగి ఆడపడుచు పెళ్లి, మరిది చదువు కానించింది.

అదృష్టం కలిసొచ్చి, ఆడపడుచు అందానికి కట్న కానుకలు లేకుండా మంచి సంబంధ వచ్చింది. తనవల్ల తల్లికి కలిగిన కష్టానికి సిగ్గుపడ్డ మరిది కష్టపడి చదివి పెద్ద ఉద్యోగములో చేరాడు. తల్లిని పువ్వుల్లో పెట్టుకున్నట్లు చూసుకుంటున్నారు మరిది, తోడి కోడలు. అత్తగారు మినహా ఈ ఇంటికి అందరూ రాకపోకలు మానేశారు. అయితే అందుకు రాధిక బాధపడకపోగా సంతోషించింది. అలా వేరు పెట్టి బాధ్యత నెత్తిని పడ బట్టే మరిది బాగు పడ్డడని లేకుంటే ఏమయ్యేవాడో అని భర్తని కూడా మాయ చేసింది. ఇప్పుడు రామం కూతురు పెళ్లి. సహాయ సలహాలకు శాంతమ్మ నాలుగు రోజులు ముందుగా వచ్చింది.

అత్తగారు పూజలో ఉండగా కొడుకు చేస్తున్న నిర్వాకం ఇది. అలికిడికి తిరిగి చూసింది. పక్కన అత్తగారు. ఆమె ముఖం చూస్తే అంతా ఆమె కూడా చూచినట్లే ఉంది. "పోనీలే చిన్నతనం రామానికి చెప్పకు. చావగొడతాడు లేదా ఎ హాస్టల్ లోనో పడేస్తాడు. మనం తప్పని తెలియచెబుదాములే అయినా వాడు తీసింది నాయనమ్మ సొమ్మేగా" అంది, మెల్లిగా భుజం తడుతూ శాంతమ్మ.

సిగ్గుతో కుచించుకు పోతున్న రాధిక కళ్ళల్లో అత్తగారి ఔన్నత్యానికి నీళ్ళు తిరిగాయి. ★★★






Contact me about a career that can better your financial future while helping others with theirs.

**Thevan Theivakumar**
**Executive Partner**
CLF®

**Phone:** (732) 744-3763
**Cell:** (732) 319-8758
ntheivakuma@ft.newyorklife.com

**New York Life Insurance Company**
379 Thornall Street
8th Floor
Edison, NJ 08837

To learn more about our awards and recognition visit: www.newyorklife.com

SMRU1694783 (Exp. 9/30/2018) EOE M/F/D/V/SO

Insure. Prepare. Retire.

**Be good at life.**

# కరోనా కోరల్లో జీవన సమరం

**తోడుపునూరి శ్రీనివాస్**

వూహాన్ లో పుట్టావు వ్యూహమే రచించావు
ఇటలీ లో పెరిగావు ఇక్కట్లే మొదలెట్టావు
అమెరికాను చేరావు మెలికలే తిప్పావు
విశ్వమంతా నిండావు విషమై పోయావు
కరోనా నీకిది సబబేనా
కుల మతాలు చూడలేదు
ఆర్థిక స్థోమత లెక్క చేయ లేదు
స్త్రీ పురుష బేధం లేదు వయస్సుతో
అస్సలు పని లేదు
పదవులంటే పక్షపాతం లేదు సమానమేగా
సమాన్యుడైనా ప్రధానియైనా
తూర్పు పడమరంటు వాస్తు లేదు వ్యాపించావు
ఉత్తరమైనా దక్షిణమైనా
కరోనా నీకిది సబబేనా
నావలలో నడిచావు విమానాలలో విహరించావు
ధ్వని కన్నా వేగంగా ధరణి అంతా నిండావు
ముంబయిని మూయించావు
రోముని రోదింపజేశావు
నిదుర ఎరుగని న్యూయార్క్ ని నిర్మానుష్యం చేశావు
కరోనా నీకిది సబబేనా
చెరసాలలనుండి బందీలను విడిపించావు
పాపం చేయని ప్రజలను ఇంట్లో బంధించావు
పొగ ఎరుగని తారలతో వంట చేయించావు
అందెలమెక్కిన నటులతో అంట్లు తోమించావు
కరోనా నీకిది సబబేనా
కరచాలనం ఇక కనుమరుగైంది
నమస్కారమే మెరుగని తేలింది
విందు భోజనాలు మరి ఒక వింతయేనా
క్రిక్కిరిసే క్రీడాంగణాలు కలగా మిగిలేనా

కరోనా నీకిది సబబేనా
మరచిన రామాయణం మరల తెరకెక్కింది
లక్ష్మణ రేఖను దాటితే కష్టాలే అని తెలిపింది
బూజు పట్టిన చదరంగం బయటకొచ్చింది
అటకెక్కిన వైకుంఠపాళి క్రిందకొచ్చింది
కరోనా నీకిది సబబేనా
తుపాకీ తూటాలంటే భయం పోయింది
తుమ్ము దగ్గులంటే వణుకు పుట్టింది
కలిసుంటే కలదు సుఖమనేది పాత మాట
విడిగా ఉంటేనే మేలనేది ప్రతి నోటా
కరోనా నీకిది సబబేనా
అహిరావణునికి అందక దాగిన రాముడినైనాను
శనికి దొరకక గుహలో చేరిన శివుడినైనాను
తక్షకుడికి చిక్కని పరీక్షుత్తునైనాను
నీకు దొరకక ఇంటా బయటా ముసుగు
దొంగనైనాను
కరోనా నీకిది సబబేనా
బాధ్యత తెలిసిన ప్రజలు దూరం పాటిస్తారు
కష్టమెరిగిన కర్మచారులు బాసటగా నిలుస్తారు
భయమెరుగని వైద్యబృందం నీ ధాటికి ఆనకట్ట
వేస్తారు
నిదురెరుగని శాస్త్రవేత్తలు సంజీవిని తెస్తారు

పీడించిన పోలియో పొగరు దించాము
మహమ్మారి మలేరియాకు మందు తెచ్చాము
కలత చేసిన కలరాను పారద్రోలాము
మాకిది వెనుగడుగే సుమా!
మరి నీ ఓటమి తథ్యము!


www.paatasala.net
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
మరియు తానా సంస్థ సంయుక్తంగా
JAY TALLURI
President
ఉత్తర అమెరికా తెలుగు సంఘము
Telugu Association of North America
పాఠశాల TM
Paatasala Inc, A 501(C)(3) Certified, Non profit Organization
ప్రతిభావంతులైన అధ్యాపకులచే...
ప్రయోగాత్మక పాఠ్య ప్రణాళికలతో
ప్రప్రథమంగా
న్యూయార్క్ లో
"తానా" ఆధ్వర్యంలో
ప్రారంభం..
పాఠశాల ఇప్పుడు
తెలుగు నుడికి
ఒక కొత్త ఒరవడి
తానా సారధ్యంలో
ADMISSIONS ARE OPEN 2020-21
CLASSES BEGIN FROM SEPTEMBER
Centers
New York
Hicksville and Hauppauge
COURSES WE OFFER
తెలుగు పలుకు
తెలుగు అడుగు
తెలుగు వెలుగు
తెలుగు పరుగు
Registration Link:
http://www.paatasala.net/student-register-tana-2020.php
NAGARAJU NALAJULA
Paatasala National Chair
KALIPRASAD MAVULETI
Paatasala National Co-chair
CONTACT DETAILS :
SUMANTH RAMSETTI
R.C - NY
+1 (917) 399-0459
DEEPIKA SAMMETA
Chair - NY
1 (516) 270-8918
RAJANI JULOORU
Coordinator
1 (610) 657-2111
KRISHNAVENI KONDAMADUGULA
Teacher
1 (516) 286-4000
MEDIA PARTNERS
తెలుగు టైమ్స్
TV5
mana INTERNATIONAL
/ paatasala4usa

# టంగుటూరి ప్రకాశం పంతులు

## (మే 20, పంతులుగారి వర్ధంతి)

టంగుటూరి ప్రకాశంపంతులు గారు భారతీయులందరికీ ప్రాతః స్మరణీయుడు. ప్రకాశం బాల్యంలో అనుభవించిన దారిద్యం, క్లేశములు ఇక్కడ పునః ప్రస్తావించను. కటిక దారిద్యము అనుభవించి తదనంతరము లెక్కకు మిక్కిలిగా ధనము ఆర్జించి, తాను సంపాదించిన ప్రతిఒక్క దమ్మిడీ దేశముకొరకే సమర్పించి, చివరిదశలో శత్రవులు కూడా జాలిపడే స్థితిలో మరణించినాడు.

ఎవరీ ప్రకాశం - ఒక ధీమంతుడు, సాహసి, ధైర్యశాలి, విద్యావంతుడు, సమర్ధుడు, నిస్వార్ధ దేశభక్తుడు.

★ బారిష్టరుగా చెన్నపట్టణం చేరి, మైలాపూర్ అరవ మేధావులతో పోటీపడి ఆ కాలంలోనే (1917-18) నాటికే దినానికి వెయ్యి రూపాయల శుల్కము (ఫీజు) తీసుకునే స్థాయిలో, తీరప్రాంత డిస్ట్రిక్టులలో భూములు భవనములు కొనుగోలు చేసేటంతగా ఎదిగిన మనకాలపు మేరునగధీరుడు.

★ దేశంకోసము తన బారిస్టరువృత్తిని వదిలి జాతీయ ఉద్యమంలోకి ఉరికాడు.

★ బారిస్టరుగా ఎంతోమందిని జైళ్ళనుంచి బైటకు తెచ్చిన ఆయన ప్రజలకోసం తాను స్వచ్చందంగా జైలుశిక్షను అనుభవించాడు. స్వాతంత్ర పోరాట బలిమికోసం ప్రచారం కోసం స్వరాజ్య పత్రికను తన స్వంత ధనంతో స్థాపించి, ఉద్యమమునకు ఎనలేనిసేవ చేశాడు.

★ గాంధీ కొందరు ద్రోహుల చెప్పుడు మాటలు విని ఆయనను తప్పు పట్టుకుంటే గాంధీని సైతం నిలదీశాడు.

★ సైమన్ కమీషనుకు వ్యతిరేకంగా చెన్ననగరంలో నిరసన జరిగినప్పుడు తెల్లవాడి తుపాకీకి తనగుండెనే ఎదురుపెట్టాడు.

★ ఆనాటి ఉమ్మడి మద్రాస్ రాష్ట్రానికి రెవిన్యూ మంత్రిగా, ముఖ్యమంత్రిగా పనిచేశాడు.

★ తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి నప్పుడు (1953) తొలి తెలుగు ముఖ్యమంత్రి అయ్యాడు. దురాశాపరుల మూలంగానూ, శాసన సభాపతి తెలివితక్కువ తనం మూలంగానూ ఒకే ఒక్క ఓటు వ్యత్యాసముతో ప్రభుత్వం పతనమైనప్పుడు, వ్యతిరేకంగా ఓటువేసిన వారు తమతప్పు తెలుసుకుని మళ్ళీఓటింగుకు వెడదామని బ్రతిమాలుకున్నా వినకుండా శాసనసభ నుండి తిన్నగా గవర్నర్ వద్దకు వెళ్ళి తన రిజిగ్నేషను సమర్పించాడు.

కేవలం 13 నెలల తన ప్రభుత్వ కాలంలో ....

★ 14 నీటి పారుదల ప్రాజెక్టులు,

★ శ్రీవేంకటేశ్వర విశ్వ విద్యాలయం,

★ తెలుగు వారికి ఒక ఉన్నత చట్టస్థానం (హైకోర్టు) స్థాపించాడు.

★ తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహణకు కావలసిన మార్పులకు శాసనబద్ధత కల్పించాడు.

★ సహకార రంగంలో తెలుగు రాష్ట్రాన్ని ప్రధమ స్థానంలో నిలిపాడు.

★ విజయవాడలో కాటన్ దొర కట్టిన బంధనము (బరాజ్) కొట్టుకుపోయే పరిస్థితివస్తే ఆనాటి కేంద్ర ప్రభుత్వం పైసా కూడ ఇవ్వలేమని స్పష్టం చేస్తే, రాష్ట్ర నిధులనన్నీ మళ్ళించి యుద్ధ ప్రాతిపదికన బంధనమును బాగుచేయించి నిలబెట్టాడు. ఆ భారాన్ని పన్నుల రూపంలో ప్రజలమీద వెయ్యకుండా ఆ లోటును సరిదిద్దాడు. అందుకే ప్రజలందరూ ఆ బరాజ్ ను ఆయన పేరునే ప్రకాశం బారేజీగా వ్యవహరిస్తున్నారు.

★ రాష్ట్ర ఏర్పాటు సందర్భంగా దేశంలోనే తొలిసారిగా కారాగృహంలోని బంధితులు అందరినీ విడుదలచేశాడు.

అంతటి మహనీయుడు తన చరమదశలో కటిక దారిద్ర్యాన్ని అనుభవించాడు. తనను శాలువతో సత్కరించాలని వచ్చిన తన అనుచరునితో "శాలువా నాకెందుకురా! నాలుగు ఆరటి పళ్ళు ఇస్తే ఒక పూట గడిచేది కదురా!!" అని అన్నారంటే ఆయన పరిస్థితి అర్థంచేసుకోవచ్చు. ఆయన మూలంగా అధికారంలోకి వచ్చిన మహానాయకులందరూ అధికారం కోసం ఆయనకు వెన్నుపోటు పొడిచినా అధికారంకోసం ప్రాకులాడలేదు. 85 సంవత్సరాల వయస్సులో రోహిణీ కార్తె మండుటెండలో వడదెబ్బకు మరణించిన ఇద్దరు ముదుసలుల కుటుంబ పరామర్శ కోసం వెళ్ళి తాను వడదెబ్బ తిని తెలుగు పౌరుషాన్ని పైలోకాలకు తీసుకు పోయిన "ఆంధ్రకేసరి" టంగుటూరి ప్రకాశం పంతులు గారిని ... ఈనాడు ఎంతమంది గుర్తుపట్టగలరు? అని ప్రశ్నిస్తే .. చెప్పడం కష్టమే ...

★★★★★★

## గుర్తింపు

- పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం గుర్తింపు
- అమెరికాలోని వివిధ స్కూల్ డిస్ట్రిక్ట్‌లలో ప్రపంచభాషగా (World Language Credit) గుర్తింపు
- ప్రఖ్యాత WASC సంస్థచే గుర్తింపు

## పరీక్షలు

- ప్రకాశం, ప్రభాసం విద్యార్థులకు తెలుగు విశ్వవిద్యాలయం పరీక్షలు
- సుశిక్షితులైన ఉపాధ్యాయులచే శిక్షణ

## కార్యక్రమాలు

- పిల్లల పండుగ, తెలుగు మాట్లాట, బాలానందం, తెలుగుకుపరుగు, బాలరంజని (మొబైల్ యాప్), పలుకుబడి, పద్యనాటకం, నాటకోత్సవం

10+ దేశాలు

13+ సం॥లు

30+ రాష్ట్రాలు

55000+ విద్యార్థులు

250+ ప్రాంతాలు

2000+ భాషాసేవకులు

తెలుగు చదవడం, వ్రాయడం మాట్లాడడం నేర్చుకోండి

మీ పిల్లలను 2020-21 తరగతులలో చేర్పించండి

# సిలికానాంధ్ర మనబడి

(అమెరికాలో ACS-WASC గుర్తింపు పొందిన ఏకైక తెలుగు విద్యాలయం)

నమోదు ప్రారంభమైనది

తరగతులు

- బాలబడి
- ప్రవేశం
- ప్రసూనం
- ప్రకాశం
- ప్రమోదం
- ప్రభాసం

క్రొత్త విద్యార్థులు

- 4 - 6 సం॥ బాలబడి
- 6+ సం॥ ప్రవేశం

## మనబడిలో చేర్పిద్దాం - తెలుగు భాష నేర్పిద్దాం

సెప్టెంబర్ 12, 2020 నుండి తరగతులు ప్రారంభం

for more details and to register

manabadi.siliconandhra.org

info@manabadi.siliconandhra.org

1-844-626-BADI (2234)

Follow us on :

Enroll Your Children for 2020-21

# SiliconAndhra ManaBadi

(Accredited by ACS-WASC in the USA)

## Recognition

- The only Telugu learning program accredited by ACS-WASC
- Approved as world language course for secondary grades students in several U.S school districts
- Affiliated to Potti Sreeramulu Telugu University

## Exams

- Potti Sreeramulu Telugu University certificate for Prakasam and Prabhasam levels
- Classes by well-trained Teachers

## Co-Curricular Activities

- Pillala Panduga, Telugu Maatlaata, BalaRanjani (Mobile App), Balanandam, Teluguku Parugu, PalukuBadi, Padyanatakam, Natakotsavam

10+ Countries

13+ Years of Service

30+ States in the USA

55000+ Students

250+ Locations

2000+ Volunteers

**Learn to : Listen, Speak, Read & Write, TELUGU**

*Admissions Started for Classes*

- BALABADI
- PRAVESAM
- PRASUNAM
- PRAKASAM
- PRAMODAM
- PRABHASAM

*New Students*

- 4-6 YEARS - BALABADI
- 6+ YEARS - PRAVESAM

## JOIN MANABADI - LEARN TELUGU

**Classes from Sept. 12, 2020**

for more details and to register

manabadi.siliconandhra.org
info@manabadi.siliconandhra.org
1-844-626-BADI (2234)

Follow us on :

# ప్రసన్న (కథ)

కొమరవోలు సరోజ

ఆకాశానికి అష్టాదశ రంధ్రాలు పడినట్లు, ఎవరో పెళ్ళికి పిలిచినట్లు మహాజోరుగా కురుస్తోంది వర్షం. ముద్ద ముద్దగా తడిసిపోతూనే పెద్ద డాబా ముందు గేటు తెరుచుకుని వరండాలోకి అడుగుపెట్టి, దగ్గరికి వేసున్న తలుపుమీద మునివేళ్లతో తట్టింది సురభి." ఎవరది! "అతి నీరసంగా నూతిలోనుండి వచ్చినట్లు వినపడిన ఆ స్వరం ప్రసన్నదేనని పోల్చుకుని, "నేనే.... సురభిని" అన్నది. ఆ పేరు వినగానే మంచానికి ఒకమూల పల్చటి దుప్పటి కప్పుకుని తల్లిపక్షి రెక్కల నడుమ ఒదిగి పడుకున్న గువ్వపిట్టలా వున్న ఆమె ముఖంలోకి సంతోషంతో నిండిన మెరుపు రేఖ తళుక్కుమంది.

లేచేందుకు ప్రయత్నించింది, సురభి వారించటంతో ఆ ప్రయత్నం విరమించుకుని అతి మెల్లగా ఆమె చేతిని తన చేతితో కలిపి గుండెకు చేరువగా చేర్చు కుంది

అది ప్రకాశం జిల్లాలో ఒక పల్లెటూరు. కాలేజ్, హాస్పిటల్, పెద్ద దుకాణాలు, సినిమా హాల్ లాంటివేవీలేవు. హైస్కూల్ మాత్రం వెలిసింది అదీ ఒక షావుకారు గారు పుణ్యం కట్టుకోవడం వల్ల. ఆ ఊరి రైల్వేస్టేషన్ స్టేషన్ మెయిన్ రూట్లో వున్నా అతి చిన్నది కనుక ప్యాసింజర్ ట్రైన్స్ మాత్రమే ఆగుతాయి. బస్ రూట్ కూడావుంది అడపా – దడపా బస్సులు తిరుగుతుంటాయి. రైల్వే స్టేషన్ దగ్గర నుండి కొంత దూరం చిన్నాచితకా ఇళ్లు, కొన్ని మేడలు మిద్దెలు వున్నాయి. మధ్యలో శివాలయం ఇంకాముందుకు వెళితే .... రామాలయం, ఊరి చివర విష్ణు ఆలయం మరి కాస్త నడిస్తే .... గ్రామదేవతల గుళ్ళు ... తరువాత అన్నీ పంటపొలాలు .

చక్కటి పైర గాలి పీలుస్తూ, ఆకు పచ్చటి చేల గట్ల మీద నడుస్తూ వెళితే ... చుట్టుపక్కల మరికొన్ని గ్రామాలకు చేరుకోవచ్చు .

అవి అరవై ఏళ్ళక్రితం ఆఊరి రూపురేఖలు

ఇటీవల చోటు చేసుకున్న మార్పులు, శిథిలావస్తలో వున్న రైల్వే స్టేషన్, పూరిళ్ల స్థానంలో డాబాలు, డాబాల స్థానంలో రెండంతస్తుల మేడలు విపరీతంగా సెల్ ఫోన్లు. అధిక శాతం వారికి నాలుగు చేతుల ఆర్జన, హీనపక్షం ఒక్క కారు. ఆటోలు,టాక్సీల రాకపోకలు అంతకు మించి విశేషంగా చెప్పుకోదగిన అంశాలేవీ ఆ ఊళ్లో చోటు చేసుకోలేదనే చెప్పుకోవాలి .

★ ★ ★

ఆ ఊళ్లో ఉన్న బ్రాహ్మణా కుటుంబాల సంఖ్య అప్పటికి, ఇప్పటికి వేళ్లమీద లెక్కపెట్టవచ్చు. వారిలో బాగా భాగ్యవంతులు ప్లీడరు ఆది నారాయణగారు. వారి భార్యామణి రత్నమణి, నలుగురు పిల్లలు, కడగొట్టుపిల్ల ప్రసన్నం. స్త్రీలు అంత ఎక్కువగా పెద్దచదువులు చదవని ఆ కాలంలో కూడా ఆయన కూతుళ్లను, కొడుకులను సమానంగా చదివించారు. ప్రతిరోజూ సాయంకాలం ఊరి చివర నుండి స్టేషన్ దాకా ఇంటిల్లిపాది వాక్ చేసేవారు. ప్రసన్న కనిపించిన ప్రతి వ్యక్తిని ఆప్యాయంగా పేరుతో వరుస కలిపి, మరీ పలకరించేది.శకుంతలమ్మ అత్తయ్య, రాముడు మామయ్య, మూర్తిబాబాయి అంటూ పెద్దవారిని, ఒసే మనసి, ఒసే పాపా అని, ఒసే చిట్టి, ఏమే వాణి, అంటూ చిన్నపిల్లల్ని లాలిత్యంతో కూడిన పలకరింపు ....... ఏడాది పసిబిడ్డ దగ్గర్నుండి తొంభై ఏళ్ల వృద్ధులవరుకు అందరూ ఆమె స్నేహితులే. ప్రసన్న ఎప్పుడు పేరుకు తగట్లు నవ్వు ముఖంతో ఉండేది.

సౌమ్యత, పొందికైన మనిషి, ప్రతి శుక్రవారం తలంటుపోసుకుని పట్టు చీర కట్టుకుని, ఏడువారాల కాకపోయినా మూడున్నర వారాల నగలు పెట్టుకుని లక్ష్మి సరస్వతుల మానసపుత్రికల్లే,ఒకసారి ఒకానోము, మరోసారి మరో నోము నోచుకుని, ఉద్యాపనల పేరుతో అందరికి వాయనాలిచ్చి, చీరె, సారెలు పెట్టేది.. ఆమె బి ఎస్సి, బి ఇడి, లా ఎన్నో చేసింది కానీ పల్లెటూరు,పొలాలు ఏవీ వదులు

కోలేదు, పట్టణాల్లో ఉద్యోగాలంటూ మోజుపడి పరిగెత్త లేదు. ఆ ఊళ్లో ఎవరింట ఏ శుభా అశుభ కార్యాలు జరిగినా ముందు ఆమె ఉండి తీరాల్సిందే. పెళ్లికూతుళ్ళకు తన ఏడువారాల నగలూ అలంకరించేది. స్నేహానికి, సహాయానికి ఆమె ఎప్పుడు వెనకడుగువెయ్యదు. ఆమె ఒక్కరోజు ఏదైనా వూరు వెళ్లి అటుపక్కకి రాకపోతే ప్రసన్నత్తయ్య అని, పిన్ని అని ప్రసన్నమ్ అని ప్రసన్నాంబ అని అందరూ కలవరించేవారు.

ఆమె మచ్చలేని మనిషి వంకలులేని వనిత.

ఆమెను, ఆమె వ్యక్తిత్వాన్ని కావాలనుకుని ముందుకు వచ్చిన యువకులను త్రోసిరాజని తాను అవివాహితగానే మిగిలిపోయింది. ఎవరేమడిగినా అన్నిటికీ చెదరని ఆ చిరునవ్వే సమాధానం. ఆ పల్లెటూరు చాలా తేడా కల్గిన వూరు. ఒకవర్గంవారు పట్టపగలే దొంగతనాలు, దోపిడీలు, తగాదాలకు సార్థక నామధేయులు. అయినప్పటికీ ప్రసన్న అదృష్టానికి మారుపేరు కావటంవల్ల వారి ఇంటి చుట్టుపక్కల ఒక చిన్నకమ్యూనిటీవారు అత్యంత శాంతి కాముకులేకాక ప్రసన్న వారికి ఆరాధ్య దేవత .

ఆమె అదృష్టానికి సహకరించిన ధనలక్ష్మి గురించి మరొక మచ్చుతునక ఏమిటంటే, పంట కోతకు వచ్చే రోజుల్లో కదలివచ్చిన లక్ష్మి దేవిలా చేలగట్లమీద నడుస్తున్న ఆమె వజ్రాల నెక్లెస్ జారిపడిపోయింది, కొంతసేపు వెదికి, సరేలే, ఎవరో ఒకరు పెట్టుకుంటార్లే అనుకుంటూ ఇంటికి వెళ్ళిపోయింది. తరువాత ఆమెకు జ్వరం వచ్చి పది రోజులవరకు పొలం ముఖం చూడలేదు .

పదకొండవరోజున పొలం వెళుతుంటే, లక్ష్మి దేవికి లెక్కలు తప్పుపోవన్నట్లు నన్ను ధరించు తల్లి అని స్వాగతిస్తూ, మిలమిలా మెరుస్తూ మరీ దర్శనమిచ్చిందా నెక్ లెస్ .

★ ★ ★

ఆయాసపడుతూనే ఇద్దరు మనుషుల సాయంతో బీరువాదగ్గరకెళ్ళి గులాబీ రంగు గద్వాల్ చీరకు ముదురు ఆకుపచ్చ బోర్డరున్న చీరె, పసుపుపచ్చ రంగు రెడీమేడ్ రవిక, "తప్పకుండా కట్టుకోవే "అంటూ బొట్టుపెట్టి ఇచ్చింది. పసుపు రాసిన పచ్చని పాదాలు నిలవలేక పోయాయి ." ఆ.... క .... వ..... "

ఆచార్లగారువచ్చారు. మా బంగారు తల్లి వెళ్లి పోయింది. క్రిందటి వారం డయాలసిస్ కెళ్ళినప్పుడే ఇంక లాభంలేదన్నారు పెద్ద డాక్టర్, కిడ్నీస్ తో పాటు అన్ని ఆర్గాన్స్ శిధిలమైపోయాయి." అంటూ అయినా ఆశ చావక మరొక్కసారి నాడి పట్టుకుని 'ప్చ్' అని నిట్టూరుస్తూ" అందరికీ కబురు పెట్టండి, సురభీ నీకోసమే నిరీక్షించిందమ్మా ఆ ప్రాణి. నీచేతిలోనే తుదిశ్వాస వదిలింది తొంభయ్యవ పడిలో ఉన్ననన్ను వదిలి, నాకళ్ళ ముందు పుట్టిపెరిగిన తల్లి ఇంకా ఏడుపదులు పూర్తి కాలేదు. ఆ దేవుడు పిలిచేసాడు .

కృష్ణమాచార్లగారి గొంతు గాద్గదికమైంది ఆ వయస్సులో నిర్మలం, నిష్కపటమైన ప్రసన్నకోసం దాచినట్లు రెండేరెండు కన్నీటి బొట్లు ఆమె భౌతిక కాయం మీద జాలువారాయి .

కావలసినవారికీ రావలసినవారికీ అందరికీ కబురందింది. ఆంధ్రదేశంలో వున్న వారందరు కాక పోయినా కొందరొచ్చారు. అమెరికాలో వున్న తోబుట్టువు మాత్రం సమయానికి అందుకోలేక పోయింది .

ఏనాడూ బురఖా లేకుండా బయటికి రాని ఇరుగు – పొరుగు వారు పళ్లేలనిండా పసుపు, కుంకుమ, బుట్టలతో విరజాజి. సన్నజాజి, మల్లె, కనకాంబరాలు, మరువం దవనం, చెన్నై పూల బజార్ నుండి తెప్పించిన గోరంట పూలు వేసి కట్టిన ప్రత్యేకమైన కదంబ మాల , సువాసనలు వెదజల్లే, సంపంగిపూలతో, వీనుల విందైన సన్నాయి మేళంతో, మధ్య మధ్య ఏవో ఉర్దు పాటలతో ప్రభంజనంలాగా ఊరేగింపుతో శ్మశాన వాటిక వరకూ వెళ్లి బరువైన గుండెలతో తిరిగి వచ్చారు. సురభి ముందుగా స్నానం చేసి అందరికీ ఆ పూట వంటచేసి

వడ్డించింది. "మా ప్రసన్నమ్మ తల్లి, నువ్వులేకుండా మేమెట్లా బ్రతుకుతాం తల్లీ " అంటూ కొందరు వాపోయారు

"నువ్వు కట్టించిన ఇంట్లోనే. మా తనువులు వెళ్ళ దీసుకుంటాం"

"అల్లా అప్పుడే నిన్ను తీసుకుపోయాడు ..." మీరాబీ కుటుంబం ఘొల్లుమంది '

"ఎంత పెద్ద డాక్టర్ కూడా నీకు ఆయుష్ పోయలేకపోయారు ,

మహా తల్లివి, నీకు సేవ చేసుకున్నాం తల్లీ ! మా పిల్లలకు నీ పేరు పెట్టుకుంటాం ప్రసన్నమ్మ తల్లీ" మాట్లాడు తూనే భోరున ఏడ్చాడు ఇస్మాయిల్ .

అది పన్నెండవరోజు. కార్యక్రమాలన్నీ యధావిధిగా జరిగి పోయాయి. ఎటు వాళ్ళు అటు వెళ్లిపోయారు .

సురభి బయల్దేరింది ప్రసన్న పెట్టిన చీర కట్టుకుని మరీ ....

ఆచార్లగారు పనివాడి సహాయంతో నెమ్మదిగా నడుస్తూ ... వచ్చి ....." అమ్మ సురభి, ఈ కవరు నీకు అందచేయమని ఎంతో నమ్మకంతో నాదగ్గర పెట్టిందమ్మ మన బంగారు తల్లి. మీ తల్లి దండ్రులు కాలంచేసాక, నువ్వు రావటం బాగా తగ్గిపోయిందికదా. ఒకవేళ నువ్వు రాలేకపోతే నన్నే ఎలాగో కష్టపడి బొంబాయి వెళ్లి స్వయంగా అందచేయమన్నది. "

కన్నీళ్లతో కవరు అందుకుని ...... ఆటోలో ఎక్కి కూర్చుంది సురభి. ఆచారి గారికీ సురభికి ఇద్దరికీ గుండె చప్పుడు ఆగక పోయినా పాతిక కొండ రాళ్లు దొర్లి గుండెమీద పడినట్లు అనుభూతి కలగటంవల్ల ఇద్దరికీ మాట పెజీలు రాలేదు.

★ ★ ★

'ప్రసన్న ప్రత్యేకంగా తనకి ఈ కవరెందుకు ఇమ్మన్నదీ ! '

ఆలోచనల్తో సతమవుతూనే ఉత్తరం చదవసాగింది సురభి . ఆశ్చర్యం, ఆనందం. దుఃఖం అన్ని కలగాపులగం అయి, వింత అనుభూతికి లోనైంది. సారాంశం ఏమిటంటే. చిన్నతనంలోనే పెళ్ళిచేసుకుని, బాల్యాన్ని, యవ్వనాన్నీ పణంగా పెట్టి .

వివాహం అనే జీవిత త్రాసులో కొసరు మొగ్గులు, సమ తూకం బేరీజు వేసుకోవడం చేతకాక నలిగిపోయిన, కొందర్ని ఆ కోవకు చెందిన సురభిని చూసి పెళ్లి అనే జంఝాటంలో చిక్కుకోవటం అవివేకమేమోనని, తాను నెగ్గుకు రాలేనని విముఖత్వం .

యాభై వసంతాలు నిండాక ఫరవాలేదేమో అనుకుంటే కొత్త వ్యక్తితో కలవటం కష్టమని, అరవయ్యవ పడిలో అసలా ఆ లోచనకే తిలోదకాలు. ఆ పల్లె టూర్లో **వృద్ధ** సేవాసదనం, ఒక హాస్పిటల్ కట్టించి వాటికీ తన పేరు పెట్టటం. అందుకుగాను ఆరు కోట్ల రూపాయలు సురభి పేరుతొ ఫిక్సడ్ డిపాజిట్ వివరాలు.

సురభికి అంతపెద్దభాద్యత తనను నమ్మి ప్రసన్న ఇవ్వటం, తన తోబుట్టువులకంటే కూడా తనమీద ఎక్కువ భరోసా, ఒకపక్క భయం మరోవైపు సంతోషం ఉక్కిరి బిక్కిరి చేసాయి .

ఈ సంఘటన జరిగి సుమారు ఐదేళ్ళు కావస్తోంది.

రాజధాని మార్పు, సరికొత్త ఆలోచనలు, వాటితోపాటు సురభి దాంపత్య జీవితంలో కొన్ని అవాంఛనీయ సంఘటనలు, వెరసి ఆమెను మానసికంగా కృంగదీసాయి. ఈ వయస్సులో భర్త "మరొక పెళ్లి చేసుకుంటున్నాను" అని డివోర్స్ కు తన మీద వత్తిడి తేవటం........ అయినా" అతని జీవితం అతని ఇష్టం" అతని దగ్గర జూనియర్ లాయరుని ఉద్ధరిస్తాడట! మరేం ఫర్వాలేదు, ప్రసన్న ప్రసాదించిన వరం తనకు వుండనే వుంది' ధైర్యంగా ముందుకు సాగటానికి నిశ్చయించుకుంది. సురభి.

# Thanks to all our Supporters/Sponsors



# Thanks to all our Media Partners